



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 298 | ది. 7-2-2026 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 298 | Date : 7-2-2026 | Saturday | Pages : 8 | Rs.1/- |






Amaravati THE PEOPLE'S CAPITAL

National Quantum Mission

विज्ञान एवं प्रौद्योगिकी विभाग
DEPARTMENT OF SCIENCE & TECHNOLOGY

# క్వాంటమే రేపటి భవిష్యత్తు.
# దానికి చిరునామా అమరావతి.

గౌ॥ కేంద్ర శాస్త్ర & సాంకేతిక శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత)

## శ్రీ డా. జితేంద్ర సింగ్

మరియు గౌ॥ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు

## శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో

## అమరావతి క్వాంటం వ్యాలీ

### భారత తొలి క్వాంటం ఎకోసిస్టమ్‌కు శంకుస్థాపన మహోత్సవం

| తేదీ & సమయం | వేదిక |
|---|---|
| 07 ఫిబ్రవరి 2026 (శనివారం)<br>సాయంత్రం 3 గంటలకు | ఉద్దండరాయునిపాలెం<br>అమరావతి |

- దేశంలోనే అత్యాధునిక IBM క్వాంటం సిస్టమ్ 2
- దేశంలో తొలి జాతీయ క్వాంటం రిఫరెన్స్ సౌకర్యం
- క్రయోజెనిక్ & క్వాంటం తయారీ కేంద్రం
- 2026 నాటికి స్వదేశీ క్వాంటం హార్డ్‌వేర్ వినియోగం
- ఆంధ్రప్రదేశ్ యువత కోసం విస్తృత స్థాయి క్వాంటం నైపుణ్యాభివృద్ధి
- పూర్తిస్థాయి క్వాంటం సప్లై చైన్ & స్టార్టప్ ఎకోసిస్టమ్




జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

భారత సాంకేతిక కీర్తికి మణిహారం... మన అమరావతి క్వాంటం!

# అవినీతికి తావులేకుండా అభివృద్ధే లక్ష్యంగా గన్నవరం : ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్





**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గ అభివృద్ధే ఏకైక ధ్యేయంగా పని చేస్తున్నానని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ లో సుమారు రూ. 3.01 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించిన ఆయన, ఈ పర్యటనలో భాగంగా రహదారుల నిర్మాణం మరియు సుందరీకరణ పనులను ప్రారంభించారు. రూ. 2.70 కోట్ల నిధులతో చేపటనున్న ఆర్ అండ్ బి రహదారి పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఎస్.ఎన్.పాలెం హౌసింగ్ కాలనీలో ఎంపీపీ మరియు గ్రామ పంచాయతీ నిధులు రూ. 21.25 లక్షలతో పూర్తి చేసిన అంతర్గత రహదారులను ప్రారంభించారు. హనుమాన్ జంక్షన్ ప్రాంతవాసుల దశాబ్దాల కల అయిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ఆయన సాకారం చేశారు. రూ. 10 లక్షల పంచాయతీ నిధులతో 58 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి, ఎల్ఈడీ బల్బులను బిగించడంతో పాటు డివైడర్ మధ్యలో మొక్కలు నాటి రహదారిని సుందరంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, రాజకీయాలు కేవలం ఎన్నికల వరకే పరిమితమని, గెలిచిన తర్వాత అందరినీ కలుపుకుని అభివృద్ధి పథంలో నడవడమే తన విధానమని స్పష్టం చేశారు.గతంలో నిరాదరణకు గురైన మల్లవల్లి పారిశ్రామిక ప్రాంతం తాను బాధ్యతలు చేపట్టిన తర్వాతే గణనీయంగా అభివృద్ధి చెందిందని, అక్కడ భూముల ధరలు కూడా బాగా పెరిగాయని గుర్తు చేశారు.తిరుమల వంటి పవిత్ర పుణ్యక్షేత్రాలపై రాజకీయ విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికిన ఆయన, దేవుడిని వివాదాల్లోకి లాగడం ఎవరికీ మంచిది కాదన్నారు.తెలుగు భాషా పరిరక్షణకు తాను కట్టుబడి ఉన్నానని వైసిపి నాయకులు వాడుతున్న అనుచిత భాష వల్ల తెలుగు భాషా గౌరవానికి విఘాతం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భాషా పరిరక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని, దీనిపై రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో గళమెత్తుతానని వెల్లడించారు.తాను శాసనసభ్యుడైన తర్వాత ఒక్క వైసీపీ కార్యకర్తపై కూడా అక్రమ కేసు పెట్టలేదని,పారదర్శకమైన మరియు అవినీతి రహిత పాలనే తన లక్ష్యమని పేర్కొన్నారు. హనుమాన్ జంక్షన్ వాసుల చిరకాల వాంఛ నెరవేర్చి, రాత్రివేళల్లో రహదారులను కాంతివంతంగా మార్చి ప్రమాదాలు తగ్గేలా చేసినందుకు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, బాపులపాడు మండల టిడిపి అధ్యక్షులు దయాల రాజేశ్వర రావు, భాపులపాడు సర్పంచ్ సరిపల్లి కమలాబాయ్, ఉప సర్పంచ్ దుట్టా శివన్నారాయణ, హనుమాన్ జంక్షన్ టౌన్ పార్టీ అధ్యక్షులు అట్లూరి శ్రీనివాసరావు, నాయకులు మూల్పురి సాయికల్యాణి, చలసాని శ్రీనివాసరావు, వేములపల్లి శ్రీనివాసరావు,ఆళ్ల గోపాలకృష్ణ, పుట్టా సురేష్, ఏఎంసీ డైరెక్టర్ గార్లపాటి రాజేశ్వరరావు, వేగిరెడ్డి పాపారావు, మొవ్వ వెంకటేశ్వరరావు, గండేపూడి నితీష్, జిల్లా బీజేపీ నాయకులు, తోటమురళి, చిన్నాల లక్ష్మీ నారాయణ, కొమ్మారెడ్డి రాజేష్, కలపాల కుమార్, మొవ్వ వేణుగోపాల్, కర్రా ప్రసాద్ పాల్, కొల్లూరు చంద్రకాంత్, మాలావతుల శ్రీనివాసరావు,అడపా అంజిబాబు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు వడ్డీ శివనాగేశ్వరరావు, బాపులపాడు గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ అహ్మద్, చిమట రవివర్మ, భవాని శంకర్, ఆర్నేపల్లి సూరిబాబు, అక్కినేని ధర్మరాజు, కొనకళ్ళ దుర్గారావు, వేగే కృష్ణారావు, ఆలూరి రాంబాబు మరియు స్థానిక ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవతా వారిచే బాపులపాడు హైస్కూల్లో ప్రతిభా పురస్కారాలు



**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** ఈరోజు బాపులపాడు హైస్కూల్లో గత సంవత్సరం 6, 7, 8, 9 తరగతులలో ప్రథమ ద్వితీయ స్థానములు సాధించిన విద్యార్థులకు 1000, 500 చొప్పున నగదు, 8000 రూపాయలు విలువ గల జ్ఞాపిక, ప్రశంసా పత్రములు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ సుంకర సుభాష్ చంద్రబోస్, వీరమాచినేని సత్య ప్రసాద్, ప్రధానోపాధ్యాయుల శ్రీనివాస్, ఉపాధ్యాయుడు చలపతి, రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, కార్యదర్శి గణేష్ బాబు, ట్రెజరర్ ఇందిరాదేవి, కన్వీనర్ సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ చలం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సూర్య లక్ష్మీనారాయణ స్వామివారి శాంతి పూజకు పోటెత్తిన భక్తులు



**విస్సన్నపేట,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** శ్రీ విశ్వావసు నామ సంవత్సరం మాఘమాసం శిశిర ఋతువు బహుళ పంచమి హస్తా నక్షత్ర యుక్త శుభలగ్నంలో శ్రీ సూర్య లక్ష్మీనారాయణ స్వామి వారి శాంతి పూజా కార్యక్రమం వేలాది మంది భక్తుల సమక్షంలో చూసిన వారికి చూడముచ్చటగా వేలాది కళ్ళతో వీక్షించారని ఆలయ ధర్మకర్త ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షుడు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు తెలిపారు. ఈ కార్యక్రమం లో 10,000 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

# విస్సన్నపేట సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశం



**విస్సన్నపేట,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** స్థానిక మండల సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశం తిరువూరు శాసనసభ్యులు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన రోగులను వారికి అందుతున్న సేవలు గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పావని, డెంటల్ డాక్టర్ ప్రమోద్, ఆసుపత్రి కమిటీ డైరెక్టర్లు మురుగుల ప్రసాద్ సంబారు నాగలక్ష్మి కూటమి పార్టీల సభ్యులు పాల్గొన్నారు. అనంతరం మండలంలో పలు గ్రామాలలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.

# పోయింది అధికారమే కానీ అభిమానం కాదు

## ముస్లిం సోదరుడు కాలేషా




**విస్సన్నపేట,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** స్థానిక మండలానికి చెందిన ముస్లిం సోదరుడు వైసీపీ సీనియర్ నాయకుడు కాలేషా వినూత్న ఫ్లెక్సీ తో వైఎస్ జగన్మోహన రెడ్డి రాక సందర్భంగా హైవేపై ప్రదర్శించడం జరిగింది. పోయింది అధికారమే కానీ అభిమానం కాదు అనే స్లోగన్ తో టీం దేవినేని అవినాష్ ఫ్లెక్సీ తో హల్చల్ చేస్తున్నారు.

# మోహన్ బాబు, విష్ణులను తక్షణమే అరెస్ట్ చేసి యూనివర్సిటీ గుర్తింపును రద్దు చేయాలి..

- అరాచకాలపై విద్యా, హోం శాఖ మంత్రులు వెంటనే స్పందించాలి.



**కాకినాడ, ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** విద్యార్థి, యువజన సంఘాల రాష్ట్ర పిలుపులో భాగంగా కాకినాడ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో తిరుపతి జిల్లాలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న సినీ నటుడు మోహన్ బాబు యూనివర్సిటీపై చర్యలు తీసుకోవాలని, మెహన్ బాబు, విష్ణులను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కాకినాడ జేఎన్టీయూ ఎదురుగా మానవహారం, నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ లోవరాజు, ఎమ్ గంగాసూరిబాబు, ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై బాబి, పిడిఎస్యు (వి) రాష్ట్ర కార్యదర్శి సతీష్, విద్యార్థి జెఎసి రాష్ట్ర నాయకులు రవితేజలు మాట్లాడుతూ తిరుపతి జిల్లా మోహన్ బాబు యూనివర్సిటీలో విద్యార్థుల దగ్గర నుంచి వసూలు చేసిన ఫీజులు వెనక్కి ఇవ్వాలని ఆందోళన చేస్తున్న తిరుపతి జిల్లా ఎస్ఎఫ్ఐ నాయకులపై యూనివర్సిటీలో అధిక ఫీజులు పోరాటాన్ని విద్యార్థి, యువజన సంఘాలు చేస్తే తిరుపతి జిల్లా కార్యదర్శి అక్బర్, జిల్లా ఉపాధ్యక్షులు వినోద్లను మోహన్ బాబు యూనివర్సిటీ 20 మంది కిరాయి గూండాలు కలెక్టర్ ఆఫీస్ ఎదురుగానే కిడ్నాప్ చేసి తీసుకెళ్ళిపోవడం దుర్మార్గమన్నారు. యూనివర్సిటీలో అధిక ఫీజులు వసూలు చేస్తుంటే అనేక సార్లు ఫిర్యాదులు ఇచ్చినా పట్టించుకోలేదన్నారు. కళాశాలలో జరిగే దోపిడీలను ప్రశ్నిస్తే ఎస్ఎఫ్ఐ నాయకులు కిడ్నాప్ చేయడం దుర్మార్గమన్నారు. పట్టించుకోవాల్సినటువంటి విద్యా,హోమ్ శాఖ మంత్రులు వెంటనే స్పందించి మోహన్ బాబు యూనివర్సిటీపై జరిగే అన్యాయాలు, అక్రమాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు కిడ్నాప్ చేయించినటువంటి మోహన్ బాబు,విష్ణు లను తక్షణమే అరెస్ట్ చేయాలనీ డిమాండ్ చేశారు. ప్రైవేటు, డీమ్డ్ యూనివర్సిటీలు రాష్ట్రంలో ప్రేట్రేగు పోతున్నాయని, ప్రైవేటు యునివర్సిటీలో ప్రభుత్వ నియంత్రణ చేయాలని, ఫీజుల దోపిడీ పై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని డిమాండ్ చేశారు. మోహన్ బాబు యూనివర్సిటీ విద్యార్థుల హక్కులను స్వేచ్ఛను కాపాడాలని బౌన్సర్ల నుండి రక్షణ కల్పించాలి, ఉన్నత విద్య మండలి, హైకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం విద్యార్థులకు మోహన్ బాబు యూనివర్సిటీ ఇవ్వాల్సిన 26.17 కోట్ల రూపాయలు తక్షణమే చెల్లించాలని, ప్రజాస్వామ్య వ్యవస్థలో మోహన్ బాబు రౌడీయిజం చెల్లదని వెంటనే యూనివర్సిటీలో బౌన్సర్ల వ్యవస్థ రద్దు చేయాలని లోవరాజు, సూరిబాబు, సతీష్, బాబి, రవితేజలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా నాయకులు ఎమ్ వీరబాబు, వి దుర్గారావు, సిద్దు, బాలాజీ, ఎస్ఎఫ్ఐ జిల్లా, నగర నాయకులు సంజయ్, సత్యం, నరసింహ, మణికంఠ, జైరామ్, మణికంఠ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# దామోదర్ నాయుడూ... తప్పుకో.....

- పునర్ నియామకం నియామకం చేసిన ప్రభుత్వం...
- ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పు పట్టిన హైకోర్టు....
- తగ్గేదే లే అంటున్న దామోదర్ నాయుడు
- ఆందోళనకు సిద్ధమవుతున్న గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్



దామోదర నాయుడు మీద ఫిర్యాదు చేస్తున్న గెజిటెడ్ ఆఫీసర్స్



**పెడన,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** వడ్డించేవాడు మనవాడే అయినప్పుడు బంతిలో ఎక్కడ కూర్చున్నా ఇబ్బంది లేదు అని సామెత వుంది. ప్రస్తుతం పశుసంవర్ధక శాఖలో ఇదే పరిస్థితి కొనసాగుతుంది. తప్పుకోవాలన్న హైకోర్టు తీర్పును కూడా లెక్కచేయకుండా వెటర్నరీ డైరెక్టర్ గా కొనసాగుతున్న డాక్టర్ దామోదర్ నాయుడు వెంటనే రాజీనామా చేయాలని ప్రభుత్వ జీవో ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న పశు సంవర్ధక శాఖ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డిమాండ్ చేస్తుంది. పదవి విరమణ చేసిన దామోదర్ నాయుడుని ప్రభుత్వం గత సంవత్సరం ఆగస్టు లో తిరిగి అదే పదవిలో నియమించింది. ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పు పట్టిన పశుసంవర్ధక శాఖ ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. దామోదర్ నాయుడు పునర్ నియామకం చెల్లదంటూ ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపడుతూ హైకోర్టు ఈ సంవత్సరం జనవరి 29 న ఇచ్చిన తీర్పుని నాయుడు లెక్కచేయక అదే పదవిలో కొనసాగుతున్నారు. ఫలితంగా ఆయన తర్వాత ఈ హోదాలో పని చేయవలసిన అధికారులు అమరేంద్ర కుమార్ మర్రిపూడి శ్రీనివాస్ నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖలోని పలు విభాగాల ఉద్యోగులు హైకోర్టు తీర్పు ప్రకారం నడుచుకోవాలని దామోదర్ నాయుడు మీద ఒత్తిడి తెచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. హైకోర్టు తీర్పును అమలు పరచాలని విజ్ఞప్తి చేస్తూ ఆంధ్రప్రదేశ్ యానిమల్ హస్బెండరీ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఈనెల 4వ తేదీన పశుసంవర్ధక శాఖ ప్రత్యేక సెక్రటరీ ని కోరారు. ప్రభుత్వ స్పందనను బట్టి తమ నిర్ణయం ఉంటుందని అసోసియేషన్ ప్రతినిధులు వార్తప్రభ ప్రతినిధికి తెలిపారు.

# కేతవీరునిపాడులో రీ సర్వే పాస్ పుస్తకాల పంపిణీ

- రైతు హక్కులకు భరోసా ఇస్తున్న కూటమి ప్రభుత్వం
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని కేతవీరునిపాడు గ్రామంలో శుక్రవారం రీ సర్వే పూర్తైన రైతుల పొలాల పాస్ పుస్తకాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య రెవెన్యూ శాఖ అధికారులు, కూటమి నేతలతో కలిసి రైతులకు నేరుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియ ద్వారా భూసంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతుల భూ హక్కులు స్పష్టంగా నమోదవుతాయని తెలిపారు. భూమి విషయంలో ఎలాంటి అనుమానాలు లేకుండా రైతులకు భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన అన్ని ప్రభుత్వ సేవలు సులభంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని, రెవెన్యూ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సౌమ్య స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలోనే సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదినేని వెంకట్రావు కుటుంబాన్నీ పరామర్శించిన టీడీపీ నేత చిన్నబాబు



**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని లింగగూడెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మాదినేని వెంకట్రావు తండ్రి ఇటీవల పరమపదించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం టీడీపీ నేత శ్రీరాం చిన్నబాబు లింగగూడెం గ్రామంలో వెంకట్రావు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, పురుకుట్ల వెంకటేశ్వర్లు, బొర్రయ్య, మాదినేని శివ తదితరులు పాల్గొన్నారు..

# లైంగిక సమస్యలను నిర్లక్ష్యం చేయరాదు - డాక్టర్ జి.సమరం




**విజయవాడ,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** "ఆరోగ్యకరమైన లైంగిక జీవితం వ్యక్తిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, దాంపత్య బంధాన్ని బలపరుస్తుంది. లైంగిక సమస్యలను నిర్లక్ష్యం చేస్తే మానసిక అనారోగ్యానికి, కుటుంబ కలహాలకు దారితీస్తాయి. లైంగిక ఆరోగ్యంపై అవగాహన ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరం" అని ప్రముఖ వైద్యులు డా॥సమరం పేర్కొన్నారు. వాసవ్య నర్సింగ్ హటరీమ్ డి. రవికుమార్ అధ్యక్షతన గురువారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆయన "లైంగిక సమస్యలు " అంశంపై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ లైంగిక ఆరోగ్యం మనిషి సంపూర్ణ ఆరోగ్యంలో ఒక ముఖ్యమైన భాగమన్నారు. అవగాహన లేమితో స్త్రీలు, పురుషులు రకరకాల లైంగిక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. సిగ్గు, భయం, జంకుతో వైద్యుడిని సంప్రదించడంలో అలస్యం చేస్తూ సమస్యలను తీవ్రతరం చేసుకుంటున్నారని అన్నారు. స్ట్రెస్, యాంగ్జైటీ, డిప్రెషన్ వంటి మానసిక సమస్యలు, మధుమేహం, రక్తపోటు, గుండెజబ్బులు, హార్మోన్ల లోపం వంటి శారీరక సమస్యలు, జీవనశైలిలో మార్పులు లైంగిక సమస్యలకు ప్రధాన కారణాలన్నారు. లైంగిక సమస్యల్లో అంగస్తంభన వైఫల్యాలు, త్వరితంగా వీర్యస్థలనం అవడం, సెక్సు కోరికలు లేకపోవడం పురుషుల్లో ప్రధానమైనవి కాగా, స్త్రీలల్లో సెక్సుపై ఆసక్తి లేకపోవడం, రతి సమయంలో నొప్పి, యోని పొడిగా ఉండటం ముఖ్యమైనవి అన్నారు. లైంగిక సఖ్యత లేనివారిలో దాంపత్య సంబంధాలలో కలతలు, వంధ్యత్వ సమస్యలు, ఆత్మవిశ్వాసం లోపించడం, ఆందోళన, నిరాశ వంటి మానసిక సమస్యలు ఏర్పడతాయన్నారు. శారీరక ఆరోగ్యమే కాదు మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉండటం లైంగిక ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమన్నారు. లైంగిక సమస్యలు సాధారణమైనవని, పూర్తిగా చికిత్స చేయగలిగినవేనని అన్నారు. లైంగిక సమస్యలకు గురైనవారు సిగ్గుపడకుండా, ఆలస్యం చేయకుండా సరైన వైద్యులని సంప్రదించి చికిత్స పొందితే ఆరోగ్యకరమైన కుటుంబ జీవితం వారి సొంతం అన్నారు. సదస్సులో పాల్గొన్న అనేకమంది పలు ప్రశ్నలడిగి సందేహ నివృత్తి చేసుకున్నారు.

# మానవతా గుడివాడ వారి ఆధ్వర్యంలో కెరీయర్ గైడెన్స్ తరగతులు



**గుడివాడ,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** శుక్రవారం మధ్యాహ్నం గాంధీ మునిసిపల్ హైస్కూల్ నందు మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ వారీ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ క్లాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రథమ, ద్వితీయ బహుమతులు గా 500, 300 రూపాయలు నగదు, మెమెంటో, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కెరీర్ గైడెన్స్ డైరెక్టర్, గుడివాడ మానవతాశాఖ అధ్యక్షులు దండమూడి సీతారామస్వామి, చైర్మన్ పిన్నమనేని వేణుగోపాలరావు, కార్యదర్శి నందమూరి పద్మజ, ఉపాధ్యక్షులు ఘంటసాల రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు సామి రామమోహనరావు, మానవతా సభ్యులు బ్రహ్మయ్య, వీరమాచనేని శైలజ, రాజగోపాలరావు, సాంబశివరావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**జి.వి.ఎస్.ఎస్ బాబు ను పరామర్శించిన మానవతా సభ్యులు.. :** మానవతా సభ్యులు జి.వి.ఎస్.ఎస్ బాబు మాతృమూర్తి గూడెం వెంకమ్మ (82 సంవత్సరములు) స్వర్గస్తులు అయినారు. శుక్రవారం ఉదయం వారి స్వగృహానికి వెళ్ళి మానవతా కుటుంబం వెళ్ళి పూలమాలలతో పార్థివ దేహానికి నివాళులు అర్పించి ఆత్మీయ సహకారం తెలిపి, వారి కుటుంబానికి ధైర్య పరామర్శలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ నైతిక సహకార కమిటీ చైర్మన్ పిన్నమనేని వేణుగోపాలరావు, గుడివాడ మానవతాశాఖ అధ్యక్షులు దండమూడి సీతారామ స్వామి ఉపాధ్యక్షులు ఘంటసాల రామకృష్ణ, సభ్యులు సూర్యనారాయణలు పాల్గొన్నారు.

# శ్రీ భద్రావతీ సమేత శ్రీ భావనా ఋషి స్వామివారి వార్షిక కళ్యాణ మహోత్సవాలకు ముమ్మర ఏర్పాట్లు..

## నేడు కలశ స్థాపనతో ఉత్సవాలకు అంకురార్పణ.



**చల్లపల్లి/అవనిగడ్డ,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** పద్మశాలీల ఆరాధ్య దైవమైన శ్రీ భద్రావతీ సమేత శ్రీ భావనాఋషి స్వామివారి వార్షిక కళ్యాణ మహోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు శివరామదుర్గాపురం (పద్మశాలి పేట) లో వేంచేసియున్న శ్రీ స్వామివారి ఆలయంలో శనివారం ఉదయం గం 8:లకు సుముహూర్తంలో కలశస్థాపన, దీపారాధన, విఘ్నేశ్వర పూజ,పుణ్యాహవచనం,జయాధిహోమం,కత్తికి కంకణం కట్టుట తదితర కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. పూజాధికార్యక్రమాల అనంతరం డోలు సన్నాయి మేళాలతో భక్తులు స్థానిక శివాలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. తదుపరి స్వామివారి ఆలయానికి చేరుకుని ప్రత్యేకంగా అలంకరించిన రథంపై పులి వాహనంపై కళ్యాణ మూర్తుల ఉత్సవ విగ్రహాలను ఆశీనం చేసి మేళతాళాలతో, కళాకారుల నారసాల నాట్య విన్యాసాలతో ,కోలాట ప్రదర్శనతో స్వామివారి గ్రామోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఆదివారం ఉదయం గం 11:21 నిలకు సుముహూర్తంలో స్వామివారి కళ్యాణ మహోత్సవం శాస్త్రోక్తంగా జరపనున్నారు. అనంతరం స్వామివారి అన్నప్రసాద వితరణ జరపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించాలని నిర్వాహకులు కోరారు.


దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ




శ్రద్ధాంజలి
మా మిత్రులు, సమాజ సేవా తత్పరులు, జర్నలిస్ట్ శ్రీ భుజంగ వెంకట నరసింహారావు తండ్రి గారు పెద్దలు, కీర్తిశేషులు బొడ్డ పాటి వెంకట్రావు గారికి ఘన నివాళులర్పిస్తూ.. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుతూ...భుజంగం గారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ
-ఆంధ్ర ప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ (APMPA)



విజయవాడ VIJAYAWADA | సంపుటి : 24 Vol.No : 24 | సంచిక : 298 Issue No : 298 | ది. 7-2-2026 Date : 7-2-2026 | శనివారం Saturday | పేజీలు : 8 Pages : 8 | వెల : రూ.1/- Rs.1/-


## రాష్ట్రంలో సరికొత్త సాంకేతిక విప్లవానికి శ్రీకారం

### కేంద్రమంత్రితో కలిసి 'క్వాంటం వ్యాలీ'కి నేడు సీఎం చంద్రబాబు శంకుస్థాపన



**అమరావతి,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** భారతదేశ భవిష్యత్ సాంకేతిక రంగాన్ని మలుపుతిప్పే చారిత్రక ఘట్టానికి అమరావతి శనివారం వేదికగా నిలవనుంది. ప్రపంచ క్వాంటమ్ టెక్నాలజీ రంగంలో ఏపీని అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో రూపొందించిన 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి రేపు పునాదిరాయి పడుతోంది. దీని ద్వారా భారతదేశం క్వాంటమ్ విప్లవానికి నాయకత్వం వహించే అవకాశం రాష్ట్రానికి రానుంది. కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖా మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెం గ్రామంలో 'క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. దీని కోసం ప్రభుత్వం 50 ఎకరాలు కేటాయించింది. మధ్యాహ్నం 2.45 గంటలకు క్యాంప్ ఆఫీస్ నుంచి ముఖ్యమంత్రి బయలుదేరి 3.00 గంటలకు ఉద్దండరాయు నిపాలెం చేరుకుంటారు. సాయంత్రం 6.00 గంటల వరకు జరిగే క్వాంటమ్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని, అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తారు.

**రాష్ట్రానికి, దేశానికి మైలురాయి..** అమరావతిలో రూపుదిద్దుకుంటున్న క్వాంటమ్ వ్యాలీ రాష్ట్రానికి, దేశానికి మైలురాయిగా నిలవనుంది. భారతదేశపు మొదటి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతికి తీసుకురావడానికి ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టి సంస్థలు కీలకంగా వ్యవహరిస్తున్నాయి. క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, క్వాంటమ్ సెన్సార్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్‌కేర్, ఫైనాన్స్ వంటి కీలక రంగాల్లో పరిశోధన, ఆవిష్కరణలు, ఉత్పత్తి, నైపుణ్యాభివృద్ధికి ఇక్కడ చోటు దక్కనుంది. ప్రపంచంలోనే అత్యాధునిక క్వాంటమ్ హబ్‌ల సరసన అమరావతిని నిలపాలనే సంకల్పంతో ఈ ప్రాజెక్టును ముఖ్యమ ంత్రి చంద్రబాబు తలపెట్టారు. క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుతో ప్రపంచ స్థాయి పరిశోధన కేంద్రాలు, గ్లోబల్ టెక్నాలజీ సంస్థల పెట్టుబడులు, స్టార్టప్ ఎకోసిస్టం విస్తరణ, లక్షలాది యువతకు నైపుణ్య శిక్షణ, పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు సాధ్యం కావాలని ముఖ్యమంత్రి ఆశిస్తున్నారు.

**సామాన్యుడికి ఎంతో ఉపయోగం..** క్వాంటమ్ టెక్నాలజీతో సామాన్యుడి జీవితంలో మార్పు వస్తుంది. క్వాంటమ్ టెక్నాలజీ ద్వారా ఫార్మా రంగంలో పరిశోధనలు వేగవంతం కావడం, వ్యాధుల నిర్ధారణ మెరుగుపడడం, వ్యవసాయంలో వాతావరణ అంచనాలు, నీటి వినియోగం, దిగుబడి అంచనాలు కచ్చితత్వంతో ఉండడం, బ్యాంకింగ్-డిజిటల్ లావాదేవీల భద్రత పెరగడం వంటి అనేక ప్రయోజనాలు సామాన్య ప్రజలకు అందనున్నాయి. ఆగస్టు నాటికి క్వాంటమ్ వ్యాలీ భవనం సిద్ధం చేసి, డిసెంబర్ కల్లా క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. సిలికాన్ వ్యాలీ ఐటీ విప్లవానికి నాయకత్వం వహించినట్లే..., అమరావతి క్వాంటమ్ వ్యాలీ ప్రపంచంలోని బోస్టన్, సింగపూర్, షాంఘై వంటి క్వాంటమ్ కేంద్రాలతో సమానంగా నిలుస్తుంది. భవిష్యత్‌లో అమరావతి క్వాంటమ్ కంప్యూటర్ల తయారీకి ప్రపంచ కేంద్రంగా మారుతుంది.

## హైదరాబాదు నగర అభివృద్ధికి రెండేళ్లలో 20వేల కోట్లు

- హైదరాబాద్ మహానగరం ప్రపంచంలో మేటి నగరాలతో పోటీ పడుతుంది
- 27 మునిసిపాలిటీల విలీనం చారిత్రాత్మక నిర్ణయం
- క్రెడాయ్ ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** హైదరాబాదు నగరాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాల వ్యవధిలోనే 20వేల కోట్లు కేటాయించాం, ఇందులో అనేక పనులు పూర్తికాగా మరికొన్ని పనులు ప్రగతిలో ఉన్నాయని, ఈ తరహాలో హైదరాబాదు నగర అభివృద్ధికి నిధులు కేటాయించడం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరగలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. శుక్రవారం హైటెక్స్ లో క్రెడాయ్ ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. జిహెచ్ఎంసి పరిధిలో 1950.52 కోట్లు, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు పరిధిలో 12,500 కోట్లు, హెచ్ఎండిఏ పరిధిలో 4,3365 కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. హైదరాబాదు నగరం పెట్టుబడులు, ప్రతిభ, జీవన ప్రమాణాల్లో నాణ్యత విషయంలో దేశంలోని నగరాలతోనే మాత్రమే కాదు ప్రపంచంలోని అగ్ర నగరాలతో హైదరాబాద్ మహానగరం పోటీ పడుతుందని డిప్యూటీ సీఎం వివరించారు. హైదరాబాద్ మహానగరం చుట్టుపక్కల ఉన్న 27 పట్టణ స్థానిక సంస్థలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయడం ఓ చారిత్రాత్మక నిర్ణయమని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. ఈ గొప్ప నిర్ణయం ద్వారా నగరంలోని పౌరులకు ఒకే విధమైన పౌర సేవలు, సమగ్ర ప్రణాళిక, ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఒకే అభివృద్ధి దృక్పథం సాధ్యం అయ్యాయి అన్నారు. ఈ రోజు హైదరాబాద్ దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, పెట్టుబడులకు అనుకూలమైన నగరాలలో ఒకటిగా నిలుస్తోంది. ఇది యాదృచ్ఛికంగా జరిగినది కాదు. దశాబ్దాల పాటు సాగిన సంస్థాగత నిర్మాణం, ప్రజాస్వామ్య పాలన, మరియు సమగ్ర అభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం నిబద్ధత ఫలితమే ఇది అన్నారు. ఈ రోజు మన అభివృద్ధి గతంలోని దూరదృష్టి గల నాయకత్వం వేసిన బలమైన పునాదులపై నిలబడి ఉంది, ప్రస్తుత ప్రభుత్వం పారదర్శకత, బాధ్యతాయుత పాలన, ప్రజాకేంద్రిత పాలనపై పెట్టిన దృష్టి ఈ పునాదులను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. నగరాభివృద్ధి అనేది న్యాయమైనది, సమతుల్యమైనది, అందరికీ అందుబాటులో ఉండాలనే మా నమ్మకాన్ని మున్సిపాలిటీల విలీనం ప్రతిబింబిస్తుంది అన్నారు. ప్రజలు ఎక్కడ నివసిస్తున్నారనే అంశంతో సంబంధం లేకుండా ఈ రోజు హైదరాబాద్‌ను విడివిడిగా ఉన్న సంపన్న ప్రాంతాల సమాహారంగా కాదు, ఒకటిగా అనుసంధానమైన, సమగ్రంగా అభివృద్ధి చెందుతున్న మహానగరంగా తీర్చిదిద్దుతున్నాం అని వివరించారు. హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రాం కింద, ?7,032 కోట్లకు పైగా పెట్టుబడితో 45 ప్రధాన ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు మరియు 10 రోడ్డు విస్తరణ ప్రాజెక్టులను అమలు చేస్తున్నాం.

## రాష్ట్రంలో జంగిల్ రాజ్యపాలన చేస్తున్న జంగల్ రాజ్

- సమాజం ఇలాంటి పరిస్థితులు గతంలో ఎన్నడూ లేవు
- పోలీసుల సమక్షంలోనే టీడీపీ గూండాల దాడులు అత్యంత దారుణం
- తిరుపతి లడ్డూపై చంద్రబాబు విష ప్రచారం
- వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలు
- మాజీ మంత్రి జోగి రమేష్ కుటుంబానికి పరామర్శ
- విధ్వంసం చేసిన ఇంటిని పరిశీలించిన జగన్







**ఇబ్రహీంపట్నం,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో జంగిల్ రాజ్ పాలన నడుస్తోందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆరోపించారు. ఇబ్రహీంపట్నంలో టీడీపీ నేతల దాడికి గురైన మాజీ మంత్రి జోగి రమేష్ నివాసంపై జరిగిన విధ్వంసాన్ని శుక్రవారం సాయంత్రం ఆయన పరిశీలించారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా జగన్ మీడియాతో మాట్లాడారు. జంగిల్ రాజ్ పాలనతో నాగరిక సమాజం తలదించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. పోలీసుల సమక్షంలోనే టీడీపీ గూండాలు దాడులు చేస్తున్నారని, మహిళలని కూడా చూడకుండా దుర్భాషలాడారన్నారు. అంబటి ఇంటి వద్ద కూడా అర్ధరాత్రి వరకు దాడులు చేశారని చెప్పారు.

**నిస్సిగ్గుగా చంద్రబాబు అబద్ధాలు..** తిరుపతి లడ్డూ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిస్సిగ్గుగా అబద్ధాలాడుతున్నారని ఆరోపించారు. చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలని సీబీఐ రిపోర్టు తేల్చిందన్నారు. లడ్డూలో జంతువుల కొవ్వు కలవలేదని సీబీఐ స్పష్టం చేసిందన్నారు. లడ్డూలో కల్తీ అంటూ చంద్రబాబు భక్తుల మనోభావాలు దెబ్బతీశారని చెప్పారు. తిరుపతి వేంకటేశ్వర స్వామిని అవమానించిన వ్యక్తి చంద్రబాబు అని ఆరోపించారు. ఆయన నిత్యం తిరుమల ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఎన్డీడీబీ, ఎన్డీఆర్ఐ ల్యాబ్ లు కూడా లడ్డూలో ఎలాంటి కల్తీ జరగలేదని చెప్పినట్లు వివరించారు. వై.వి.సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి తప్పు చేయలేదని సీబీఐ నిర్ధారించిందన్నారు. వై.వి, భూమన తప్పు చేయలేదు కాబట్టే ఛార్జిషీట్ లో పెట్టలేదని స్పష్టం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2024 జూలై 27న నాలుగు ట్యాంకర్లను టీటీడీ తిరస్కరించిందని చెప్పారు. అవి మళ్లీ దొడ్డిదారిన వచ్చాయని, వాటిలో ఉన్న నెయ్యిని లడ్డూ తయారీకి వినియోగించారన్నారు. ఇదే విషయాన్ని సీబీఐ రిపోర్టు స్పష్టం చేసిందన్నారు. లడ్డూలో జంతు కొవ్వు కలిసిందని చంద్రబాబుకు ఎవరు చెప్పారని ప్రశ్నించారు. స్వార్థ రాజకీయాల కోసమే చంద్రబాబు, పవన్, లోకేష్ అబద్ధాలు ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు లెంపలేసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు, పవన్, లోకేష్ చిప్ లు రిపేరు కావాలని వైసీపీ శ్రేణులు పూజలు చేసినట్లు తెలిపారు.

**జోగి ఇంటిపై దాడి హత్యాయత్నమే!..** జోగి ఇంటిపై దాడి హత్యాయత్నమేనని వై.ఎస్.జగన్ అన్నారు. టీడీపీ నేతలు పోలీసుల సమక్షంలో యాసిడ్, పెట్రోల్ బాటిళ్లతో విధ్వంసం చేశారన్నారు. పోలీసులు, టీడీపీ గూండాలు కుమ్మక్కై దాడి చేశారని ఆరోపించారు. హత్యలు, దాడులు ఎలా చేయాలని కలిసి కుట్ర పన్నారని ఆరోపించారు. పోలీసులను వెంటపెట్టుకుని వచ్చి మరీ దాడులు చేశారన్నారు. టీడీపీ నేతలు బొమ్మసాని సుబ్బారావు, ఫతావుల్లా నేతృత్వంలోనే దాడి జరిగిందన్నారు. జోగి ఇంటిపైకి టీడీపీ నేత ఫతావుల్లా పెట్రోల్ బాంబ్ విసిరారన్నారు. టీడీపీ గూండాలు గుమిగూడుతున్నారని ఏసీపీ, సీఐకి జోగి ఫోన్ చేసి చెప్పినా కనీసం స్పందించలేదన్నారు.

**అపశ్రుతి.. వైసీపీ చిల్లకల్లు గ్రామ అధ్యక్షుడి మృతి..** మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఇబ్రహీంపట్నం పర్యటనలో రెండు అపశ్రుతులు చోటుచేసుకున్నాయి. మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో జోగి రమేష్ ఇంటికి వెళ్తున్న వైసీపీ నాయకుడు జోగి ఇంటి సమీపంలో పల్స్ పడిపోయి కుప్పకూలిపోయాడు. అతన్ని 108లో సమీపంలోని హాస్పిటల్ కు తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడు ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లు వైసీపీ అధ్యక్షుడు డి.రాంబాబుగా గుర్తించారు.

## పేదోడి ఆరోగ్యానికి పూర్తి భద్రత కల్పిస్తున్న కూటమి ప్రభుత్వం

- ఆపదలో ఉన్న బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి
- సరైన సమయంలో వైద్యం చేయించి ప్రాణాలు నిలబెట్టిన దేవుడు "మంత్రి కొలుసు పార్థసారధి" అనీ లబ్ధిదారుల ధన్యవాదాలు






**నూజివీడు,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** పేదవాడి ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పూర్తి అండగా నిలుస్తుంది రాష్ట్ర సమాచార పవ సంబంధాల గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. ముసునూరు మండలం, అక్కిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఎమ్, హర్షిత కుటుంబానికి సుమారు రూ. 1.70లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ఓసి చెక్కును మంత్రి కొలుసు పార్థసారధి అందజేశారు.మెరుగైన వైద్యం కోసం ఆర్థికంగా బాధపడుతున్న సంగతి తెలుసుకున్న మంత్రి తక్షణమే స్పందించి, మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం మంత్రి అందజేశారు. నియోజకవర్గ స్థాయిలోని నాలుగు మండలాల్లో ఇటీవల వైద్యం చేయించుకున్న 36 మంది బాధిత కుటుంబాలకు సుమారు. రూ. 23.22.943 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి మాట్లాడుతూ ఆపత్కాలంలో ఉన్న నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తుందని అన్నారు.రాష్ట్రంలో ఏ ఒక్క పేదవాడు డబ్బులు లేక వైద్యానికి దూరం కాకూడదని ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. రాష్ట్ర పేద ప్రజల పూర్తి ఆరోగ్య భద్రత కూటమి ప్రభుత్వానిదని మంత్రి తెలిపారు.గత ప్రభుత్వం వైద్యాన్ని తుంగలో తొక్కిందని ఒక్కరికి కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 1రూ.అయినా అందించలేదని అన్నారు.చెక్కును అందుకున్న బాధిత కుటుంబ సభ్యులు తాము హాస్పటల్లో చికిత్స చేయించుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని మెరుగైన వైద్యం వేయించుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి కొంత ఆర్థిక సహాయం మంజూరు చేయమని మంత్రివర్యులను అడుగగా మంత్రివర్యులు తక్షణమే స్పందించి వెంటనే 2 గంటలో చెక్కును మంజూరు చేయించి బాధిత కుటుంబానికి అందజేశారు. నియోజకవర్గానికి చెందిన పలువురు గతంలో వైద్యం చేయించుకొని ఉన్న బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ చేసుకోవచ్చని అన్నారు. గతంలో వైద్యం చేయించుకున్న వారు వైద్యం చేయించుకున్న బిల్లులను తమ కార్యాలయంలో అందజేస్తే ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సహాయం వెంటనే అందజేస్తానన్నారు. మెరుగైన వైద్యానికి కూటమి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందని ప్రజలంతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య పరికరాలు,నిపుణులైన సిబ్బంది, అందుబాటులో ఉన్నారని ప్రజలంతా మెరుగైన వైద్యాన్ని సద్వినియోగం చెసుకోవలన్నారు.కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో వైద్యం చేయించుకున్న వారికి అండగా నిలిచి తెలియని బాధిత కుటుంబాలకు తెలియజేసి ముఖ్యమంత్రి సహాయ నిధికి బిల్లులు అందజేసి ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. రాష్ట్ర మంత్రి పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న మా కుటుంబాన్ని దేవుడి లా ఆదుకొన్నారని ఇలాంటి మంత్రి కి జీవితాంతం రుణపడి ఉంటామని, తమ కృతజ్ఞతను వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


### పాస్‌పోర్టు పోయినది

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ అర్బన్, కృష్ణలంక, రైస్‌షాపు వీధి, డోరు నెం.41-3-74 కాపురస్తులు గార్లపాటి దుర్గ వెంకట ప్రసాదరావు గారి కుమారుడు గార్లపాటి వెంకట శ్రీధర్ అను నాపేరిట విజయవాడ పాస్‌పోర్టు కార్యాలయంలో ది.31-10-2018లో జారీచేసిన ఒరిజినల్ పాస్‌పోర్టు నెం.ఎస్7638604 మరియు కొన్ని కాగితములు కలిగిన కవర్‌ను ది.04-10-2025వ తేదీన ఇల్లు మారే సందర్భములో జారిపడిపోయినవి. అప్పుడు గమనించలేదు. ఇప్పుడు పాస్‌పోర్టు అవసరమై ఇంటిలో ఎక్కడ వెదకిననూ కనిపించలేదు. సదరు పాస్‌పోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియ జేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాసుపోర్టు దొరికినచో నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సెల్ నెం. 9030778888


### తెలంగాణలో పవన్ కల్యాణ్

## ఎన్నికల ప్రచారం రద్దు!



**అమరావతి,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రచారం రద్దయింది. ఇంతకు ముందు వెలువడిన ప్రకారం రేపు, ఎల్లుండి ఆయన ప్రచారం చేయాల్సి ఉంది. తాజాగా ఆయన ఎన్నికల ప్రచారం రద్దయినట్టు జనసేన ప్రకటించింది. ఏపీలో రాజకీయ పరిణామాలు, పవన్ వ్యక్తిగత కారణాల వల్లే ప్రచారం రద్దయినట్టు సమాచారం. మరోవైపు, మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో తెలంగాణ జనసేన నేతలతో ఈ ఉదయం పవన్ భేటీ అయిన సంగతి తెలిసిందే. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల గురించి వారితో పవన్ చర్చించారు. ఎన్నికల్లో అనుసరించాల్సి వ్యూహంపై దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పార్టీ ఉపాధ్యక్షుడు బొంగునూరి మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, తెలంగాణ ఇంచార్జి శంకర్ గౌడ్, రాజలింగం, సాగర్ (ఆర్కే నాయుడు) తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ యేమినేని కి ఏ.పి.ఎం.పి.ఏ. నాయకుల పరామర్శ



**విజయవాడ,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** ఇటీవల బైక్ ప్రమాదానికి గురై విజయవాడ లోని ఇంటి వద్ద వైద్య చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్ట్, ఎన్టీఆర్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు,"వార్తా ప్రభ" స్టేట్ చీఫ్ బ్యూరో శ్రీ యేమినేని వెంకటరమణ ను శుక్రవారం ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి చైతన్య, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాళ్లూరి అనిల్ కుమార్, గుర్రం శ్రీనివాస్ మరియు నగర నాయకులు వీ.బంగారు రాజు ఉప్పులూరి రవితేజ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజం హితం కోసం అహర్నిశలు కృషి చేసే సీనియర్ జర్నలిస్ట్ రమణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# ఎడిటోరియల్

## కూటమి హిందూత్వ అస్త్రం - వర్కౌట్ అవుతుందా ?

దేశంలో రాజకీయాలు చూస్తే కనుక ఉత్తరాది దక్షిణాది రాష్ట్రాల మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తుంది. ఉత్తరాదిన సున్నితమైన అంశాలు చాలా వరకూ తీవ్ర ప్రభావం చూపిస్తాయి. అందులో మత పరమైన అంశాలు భావోద్వేగాలు ఎక్కువగా కనిపిస్తాయి. అదే దక్షిణాది రాష్ట్రాలలో చూస్తే వాటి ప్రభావం చాలా తక్కువగా ఉంటుంది. ఇది రాజకీయాల గురించి అవగాహన ఉన్న వారందరికీ తెలిసిన విషయమే. 1990లలో దేశాన్ని కుదిపేసిన అయోధ్య ఇష్యూ కేవలం ఉత్తరాది రాష్ట్రలలోనే తీవ్ర ప్రభావం చూపించింది. ఇక బీజేపీ హిందుత్వ నినాదాలు కూడా ఉత్తర భారతం పరిధి పరిమితి దాటి వినిపించలేదు, వాటి ప్రభావం కూడా అంతగా కనిపించలేదు. ఇది చరిత్ర, ఇది విషయం. కానీ ఏపీలో టీడీపీ కూటమి ఇపుడు సరికొత్తగా పాత అస్త్రాలను ప్రయోగించాలని చూస్తోంది. దాదాపుగా సగానికి పైగా మంత్రులతో కూటమి మిత్రులతో చంద్రబాబు ఒక కీలకమైన మీడియా సమావేశాన్ని తాజాగా నిర్వహించారు. అందులో ఆయన ప్రస్తావించిన అంశాలలో లడ్డూ కల్తీ జరిగింది అన్నది ప్రముఖమైనది. ఈ లడ్డూ కల్తీ విషయంలో వైసీపీ ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి అన్నది ఆయన అంటున్న మాట. వైసీపీ అధినాయకత్వానికి హిందూ మతం మీద విశ్వాసం లేదని కూడా బాబు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దానికి వైసీపీ పాలనలో జరిగిన అనేక ఆలయాల విధ్వంసం వంటి వాటిని కూడా ఉదహరించారుఅంతే కాదు, హిందూ మతాన్ని భ్రష్టు పట్టించాలని నాటి ప్రభుత్వం ఎన్నో చర్యలను చేపట్టిందని ఒక విధంగా కుట్ర చేసిందని ఘాటైన ఆరోపణలనే బాబు చేశారు. ఇక హిందూ మతం గొప్పదనం గురించి కూడా ఆయన చెప్పుకొచ్చారు మన సంస్కృతి, మన కుటుంబ వ్యవస్థ పెళ్ళిళ్ళు స్వర్గంలో జరుగుతాయి, విడాకుల ప్రస్తావన ఉండదు, ఎంతో భద్రత ఉంటుంది అని వివరించారు. ఇవన్నీ పక్కన పెడితే ఆ వెంకటేశ్వరస్వామి వారే తమను ఆలయ పవిత్రత కాపాడాలని ఈ కార్యక్రమాలకు ఎంచుకున్నారని బాబు చెప్పడం విశేషం. తిరుమల స్వామి వారి ప్రసాదాంలో అపచారం చేసిన వారిని వదిలే ప్రసక్తి లేదని బాబు గట్టిగానే హెచ్చరించారు. ఈ విషయంలో కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. అంతే కాదు అన్ని వివరాలూ పూర్తి సమాచారం ప్రజలా ముందు ఉంచుతామని అంటున్నారు. ఒక చట్టపరంగా చూస్తే ఏక సభ్య కమిషన్ ని వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మరి రాజకీయ పరంగా చూస్తే హిందూత్వ నినాదాన్ని బలంగా జనంలోకి తీసుకుని వెళ్ళి వైసీపీని గట్టిగానే ఇరికించాలని వ్యూహం ఉంది అన్న విశ్లేషణలు ఉన్నాయి. నిజానికి తెలుగు రాష్ట్రాలలో అందునా ఏపీ వంటి చోట హిందూత్వ నినాదాలు ఎంతవరకూ వర్కౌట్ అవుతాయని అంటే సందేహమే సమాధానం అవుతుంది. హిందూత్వను రగిలించాలని బీజేపీ గతంలో ఎన్నో ప్రయత్నాలు చేసింది. కానీ అవి పెద్దగా ముందుకు సాగలేదు, ఏపీలో చూస్తే కులాల సమాహారంగా ఉంటుంది. రాజకీయాల్లో కులాల పాత్ర ఎక్కువ. ఆ ఈక్వేషన్స్ బాగా పండుతాయి కానీ మతపరమైన అంశాల పట్ల జనం అప్రమత్తగా ఉంటారు, జాగరూకతతోనే వ్యవహరిస్తారు. తిరుమల దేవుడు అంటే అందరికీ అచంచలమైన విశ్వాసం ఉంది. అదే సమయంలో దానికి రాజకీయాలకు ముడిపెడితే జనమంతా ఒకే వైపుగా పోలరైజ్ అవుతారు అన్న దానికి కూడా అవకాశాలు పెద్దగా లేవనే గత చరిత్ర చెబుతోంది. తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో కల్తీ జరిగింది అని తేలింది అని చెబుతున్నారు అలాగే ఏక సభ్య కమిషన్ వేసి తెర వెనక వారిని తెర ముందుకు తెస్తామని అంటున్నారు. అయితే చట్టపరంగా వీటి మీద చర్యలు తీసుకుని దానిని అక్కడితే ముగిస్తేనే మేలు అన్న మాట ఉంది. అలా కాకుండా ఇందులో హిందూత్వను జొప్పిస్తే కనుక అది ఏ మేరకు ఫలితాలు ఇస్తుంది అన్నదే చర్చగా ఉంది. ఏది ఏమైనా బీజేపీ వల్ల కానిది బలమైన పార్టీ యంత్రాంగం ఉన్న టీడీపీ హిందూత్వతో ముందుకు సాగితే ఏమైనా రిజల్ట్ ఉంటుందా అన్నది చూడాలి. ఒక్కటి మాత్రం నిజం రాజకీయాలు వేరు మతం వేరు, రెండింటినీ ముడి పెడితే మాత్రం దక్షిణాదిన అది చెల్లదని గత చరిత్ర అయితే స్పష్టంగా నిరూపించింది.

## ప్రాజెక్ట్ ఆఫీసర్ పి. వెంకటనారాయణను సన్మానించిన కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ ఛాంబర్ లో ప్రాజెక్ట్ ఆఫీసర్ (అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్) పి. వెంకటనారాయణ తన మాతృ సంస్థ కు వెళ్ళిపోతున్న సందర్భంగా వారిని సన్మానించి విజయవాడ నగరపాలక సంస్థకు తను అందించిన సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) సృజన, ఎస్టేట్ ఆఫీసర్ ఏ శ్రీధర్, పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరులో నేటి నుంచి ఉచిత మెగా వైద్య శిబిరం...



**గుడ్లవల్లేరు:ఫిబ్రవరి 6 (వార్తా ప్రభ ప్రతినిధి)** గుడ్లవల్లేరులోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు, ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాజిలిస్ట్ డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు ఆధ్వర్యంలో శని, ఆదివారాలు ఉచిత వైద్య శిబిరాల్ని నిర్వహించనున్నారు. ఈ శిబిరాల్లో ఎముకలు, కీళ్లు, నడుము, దంత, గుండె, హోమియో, బీపీ, షుగర్, థైరాయిడ్, సాధారణ, మానసిక, నేత్ర వైద్య పరీక్షల వంటి వైద్యాన్ని ప్రముఖ కార్పోరేట్, మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్‌లోని వైద్య నిపుణులచే అందించనున్నారని డాక్టర్ వెంకట్రావు శుక్రవారం తెలిపారు. ఈ పరీక్షల్లో అవసరమైన రోగులకు ఉచిత మందులను కూడా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

# సమాజానికి లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

**క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేసిన ఆకుల శ్రీనివాస కుమార్**






**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 6: (వార్తా ప్రభ ప్రతినిధి)** సమాజానికి లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని ప్రముఖ పారిశ్రామికవేత్త ఆకుల శ్రీనివాస కుమార్ ప్రశంసించారు. శుక్రవారం కృష్ణలంకలోని అమరజీవి పొట్టి శ్రీరాములు నగరపాలక సంస్థ హై స్కూల్ కు చెందిన విద్యార్థిని విద్యార్థులకు లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఆర్ డి సి చైర్ పర్సన్ యర్రంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉచితంగా కళ్ళజోళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆకుల శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ యర్రంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 80 వేల మందికి ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించడం అభినందనీయమని, వారిలో 8,000 మందికి కళ్ళజోళ్లను అందించడం గొప్ప విషయమని ప్రశంసించారు. అలాగే నేడు ఈ పాఠశాలలో 50 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా కళ్ళజోళ్లను అందించడం మంచి విషయమని అన్నారు. ఈ సందర్భంగా యర్రంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజానికి లయన్స్ క్లబ్ విశిష్ట సేవలను అందజేస్తుందని వివరించారు. అందరికీ నేత్ర వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో తాము పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ విజన్ కేర్ క్యాబినెట్ సెక్రటరీ పూనూరు దివ్య, డిస్ట్రిక్ట్ ట్రెజరర్ వాణి రుత్తల, శ్రీలక్ష్మి , లియో చైర్ పర్సన్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ పై దండయాత్ర కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యంత వైభవంగా........
# ప్రారంభమైన 11వ రోజు సైకిల్ యాత్ర కార్యక్రమం.








**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగర పోలీసులు చేపట్టిన వినూత్న కార్యక్రమాలు డ్రగ్స్ పై దండయాత్ర ప్రజల్లోకి దూసుకెళుతుంది. పోలీసులు ప్రయత్నం సఫలం కావాలని స్థానికులు కూడా ఆకాంక్షిస్తున్నారు. 11వ రోజు శుక్రవారం రోజు పైపుల రోడ్ నుండి కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో వై.వి.రావు ఎస్టేట్ మీదుగా జక్కంపూడి వై.ఎస్.ఆర్ కాలనీకి సాగిన ఈ కార్యక్రమంలో డ్రగ్స్ వద్దు జీవితం ముద్దు అనే నినాదంతో సైకిల్ యాత్ర కార్యక్రమం ప్రారంభమైనది. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కే.జి.వి.సరిత , ఈగల్ ఎస్.పి. నగేష్ ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ఎ.డి.సి.పి. గుణ్ణం రామ కృష్ణ పర్యవేక్షణలో పశ్చిమ ఏ.సి.పి. ఎన్.వి.దుర్గారావు , ఇన్స్పెక్టర్ చిన్న కొండలరావు వారి సిబ్బందితో ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఈ ర్యాలీ వై.ఎస్.ఆర్.కాలని నుండి మిల్క్ ప్రాజెక్టు, రాకేష్ పబ్లిక్ స్కూల్, కే.ఎల్.రావు పార్క్ మీదుగా చిట్టీనగర్ వరకు సాగుగింది. అత్యంత ప్రజా దారణతో 11వ రోజు అడుగుపెట్టింది, ప్రజల మద్దతు పెరుగుతోంది. అంటే కారణం ఒక్కటే: ఇది కేవలం కార్యక్రమం కాదు, భవిష్యత్తు కోసం జరుగుతున్న యుద్ధం. ఇప్పటికే 10 రోజులు పూర్తి చేసుకుని నిరంతరాయంగా అత్యంత వైభవంగా కొనసాగుతుంది. ఇది యాత్ర కాదు. ఇది యువత భవిష్యత్తు కాపాడే సంకల్పం ఈ సందర్భంగా అధికారులు డ్రగ్స్ పై ఎటువంటి సమాచారాన్ని అయిన 112 కు గాని 1972 కి గాని తెలియజేయాలని, అదేవిధంగా ప్రతి ఒక్కరూ https://events.ntrpolice.in/ లాగిన్ అయ్యి రిజిస్టర్ అవ్వలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఎస్.వి.డి.ప్రసాద్, స్థానిక తెదేపా నేత బొమ్మసాని సుబ్బారావు, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ అరవ రమేష్, పెద్ద ఎత్తున స్థానిక మహిళలు, విద్యార్థులు పాల్గొన్నా రు.

# మానవత్వాన్ని చాటుకున్న 155 సచివాలయం సిబ్బంది

- స్వర్గీయ సచివాలయ ఉద్యోగి కుటుంబానికి సహఉద్యోగులు అండగా నిలబడటం ఐక్యతకు చిహ్నం
- విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర
- రూ 300000/- ఫిక్సడ్ డిపాజిట్ బాండ్ కుటుంబ సభ్యులకు అందజేత.



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సక్కగా సాగుతోన్న ఓ కుటుంభంలో విధి ఆడిన కనికరం లేని నాటకంలో ఓ వ్యక్తి అసువులు బాయగా.....ఆ కుటుంబానికి సహచర ఉద్యోగులు అండగా ఉంటామని చాటి చెప్పిన వైనమిది. విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని 155 వ, సచివాలయ ఉద్యోగి ఇటీవలే అకాల మృత్యువాత పడ్డారు. ఆయన కుటుంబానికి సహఉద్యోగులు అండగా నిలబడటం ఐక్యతకు చిహ్నమని విజయవాడ నగర కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శుక్రవారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని తమ చాంబర్లో దివంగత కళ్లేపల్లి విశ్వనాథ్ కుటుంబానకి, సచివాలయం కార్యదర్శిలు సమకూర్చిన రూ 300000/- ఫిక్సడ్ డిపాజిట్ బాండ్ అందజేసారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దివంగత కళ్లేపల్లి విశ్వనాథ్ కుటుంబానికి అండగా నిలబడినందుకు వార్డు సచివాలయం ఉద్యోగుల ఫెడరేషన్ నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంతో గొప్పదని, సహఉద్యోగి కుటుంబానికి సచివాలయం కార్యదర్శులందరూ అండగా నిలబడటం ఐక్యతకు చిహ్నమని, ఆ కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పరంగా రావాల్సిన అన్ని ప్రయోజనాలను సాధ్యమైనంత త్వరగా మంజూరు చేయడానికి కృషిచేస్తామని తెలియజేశారు. కళ్లేపల్లి విశ్వనాథ్ ఇద్దరు కూతుర్లకు ఒక్కొక్కరి పేరున రూ. 1,50,000/- చొప్పున మూడులక్షల రూపాయలను వారిద్దరి భవిష్యత్ అవసరాలకోసం జాతీయ బ్యాంకులో ఫిక్సడ్ డిపాజిట్ చేసి ఆ బాండ్లను, భార్య శ్రీమతి హస్మత్ కు అందజేశారని అన్నారు. ఈ సందర్భంగా సెక్రెటరియట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు మాట్లాడుతూ విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-1 లోని 155వ వార్డు సచివాలయం లో వార్డు సంక్షేమ మరియు విద్య కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న కళ్లేపల్లి విశ్వనాథ్ ఆకస్మికంగా గుండెపోటుకు గురై డిసెంబర్ 27 న మరణించడం బాధాకరమైన విషయమని, విజయవాడ వార్డు కార్యదర్శులు ఏర్పాటుచేసిన సంతాప సభలో వార్డు సచివాలయ ఉద్యోగులందరు సమిష్టిగా మృతుని కుటుంబానికి అండగా నిలవాలని చేసుకున్న తీర్మాణం మేరకు విజయవాడ లో పనిచేస్తున్న వార్డు సచివాలయ ఉద్యోగులు అందరూ విజయవాడ నగర పాలక సంస్థ సెక్రెటరియట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రతీ వార్డు సచివాలయ ఉద్యోగి జీతంలోనుంచి కొంత నగదును సమీకరించి, ఆ సమీకరించిన మొత్తానికి అదనపు కమీషనర్ ( ప్రాజెక్ట్స్ ) డా. డి. చంద్ర శేఖర్ గారు కూడా కొంత నగదును మొత్తం రూ. 4,16,000/- . జమచేసి అందులో మొదట 1,16,000/- చెక్కు అందజేయగా రెండో విడతలో రూ300000 ఫిక్స్ డిపాజిట్ డాక్యుమెంట్ను అందజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమీషనర్ ధ్యాన చంద్ర హెచ్. ఎమ్. ఐ.ఏ.ఎస్. మరియు అదనపు కమీషనర్ ( ప్రాజెక్ట్స్ ) డా. డి. చంద్రశేఖర్ తో పాటు విజయవాడ నగర పాలక సంస్థ సెక్రెటరియట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు మరియు ఇతర వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఘాట్ల వద్ద పారిశుధ్య నిర్వహణ పూర్తిస్థాయిలో చేయాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు**



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఘాట్ల వద్ద పారిశుధ్య నిర్వహణ పూర్తిస్థాయిలో చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా కృష్ణవేణి ఘాట్, దుర్గా ఘాట్, పున్నమి ఘాట్, భవాని ఘాట్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శివరాత్రి పండుగ సందర్భంగా వచ్చే భక్తులందరికీ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విజయవాడ నగరపాలక సంస్థ వారు కల్పించే సౌకర్యాలు అన్ని కల్పించాలని, ఘాట్ల వద్ద పారిశుధ్య నిర్వహణ కోరకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఘాట్లలో శాశ్వత చెత్తబుట్టలను ఏర్పాటు చేయాలని, ఘాట్ల పారిశుధ్యం కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నిత్యం పారిశుధ్య నిర్వహణ జరుగుతూ ఉండాలని, ఘాట్లు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భవానిపురం డివైడర్లలో హరితాన్ని పెంచాలని, పున్నమి ఘాట్ లో గ్రీనరీ పెంచి, ఆహ్లాదకరమైన వాతావరణం అందించేటట్టు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. విజయవాడ నగరపాలక సంస్థ ఖాళీ స్థలాలలో ప్రజలకు ఆహ్లాదపరిచే విధంగా పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ మోడల్ లో ప్రాజెక్టులు తెచ్చే విధంగా అధికారులను చర్యలు తీసుకోమని కమిషనర్ ఆదేశించారు. తదుపరి ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ లో అన్న క్యాంటీన్ ను పరిశీలించి పారిశుధ్య నిర్వహణలో, త్రాగునీరు, వాడుక నీరు సరఫరా లో ఎటువంటి లోపం ఉండరాదని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగరాదని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీనివాస్, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, శానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ యంత్రాంగం ఆధ్వర్యంలో "డ్రగ్స్ పై యుద్ధం" సైకిల్ యాత్ర

**దారితప్పుతున్నయువతా..... మంచి దారినెంచుకో......**
**జీవితాన్ని ప్రేమించు- డ్రగ్స్ కు దూరంగా ఉండు.**





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సమాజపు హితవు కోరుతూ గీతోపాదేశం లాంటి మంచి మాటలులనే నినాదంతో 11వ రోజు సైకిల్ యాత్ర కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 11వ రోజు శుక్రవారం సాయంత్రం పంజా సెంటర్ నుండి అత్యంత ఘనంగా సైకిల్ యాత్ర ప్రారంభమై కే.బి.ఎన్ కళాశాల వద్దకు చేరుకుంది. కే.బి.ఎన్ కళాశాల నందు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు , జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మి శా , ఈగల్ ఐ.జి. ఆకే రవికృష్ణ పాల్గొంటారు. జిల్లా ప్రజలందరూ ఈ కార్యక్రమానికి సహకరించి, డ్రగ్స్ బ్రహిత సమాజ నిర్మాణం లో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్,తదితరులు పిలుపునిచ్చారు.

## 8న ఎస్ .హెచ్.ఓ.లో" చర్మవ్యాధుల" ఉచిత వైద్య శిబిరం

**గుంటూరు టౌన్ ఫిబ్రవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్ ,మానవత స్వచ్ఛంద సేవా సంస్థసంయుక్తంగా ప్రతినెల రెండో ఆదివారం "స్పెషలిస్టుల ఉచితవైద్య శిబిరాల "లో భాగంగా 8వ తేదీ ఆదివారం "చర్మవ్యాధుల ఉచిత వైద్య శిబిరం, శాస్త్రీయ అవగాహన సభ "నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థల అధ్యక్షులు డాక్టర్ టి .సేవకుమార్ ,పావులూరి రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు 2/1 బ్రాడీపేట లోని ఎస్ .హెచ్. ఓ భవనంలో నిర్వహించే ఈ వైద్య శిబిరంలో చర్మ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ డి. అమర్ పాల్గొంటారన్నారు. ఈ శిబిరానికి ముందు మధుమేహం బాధితులలో చర్మసంబంధ వ్యాధులు , చికిత్స విధానాలు,జీవన సరళలో మార్పులు, తదితర అంశాలపై శాస్త్రీయ అవగాహన సభ ఉంటుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా వారు ఆ ప్రకటనలో కోరారు.

# రోడ్లపై చెత్త వేస్తే జరిమానా

**నిబంధనలు ఉల్లంఘిస్తే మొబైల్ కోర్టులో హాజరు కావాల్సిందే**




**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలతో రోడ్ల పైన చెత్త వేసిన వారికి, కార్పొరేషన్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి ప్రతి శుక్రవారం నిర్వహించే మొబైల్ కోర్టులో 8వ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గోలీ లెనిన్ బాబు, శుక్రవారం ఉదయం సర్కిల్-1 కార్యాలయం కలరా హాస్పిటల్, నందు సర్కిల్-1 పరిధిలోని శానిటరీ ఇన్స్పెక్టర్లు నమోదు చేసిన 17 కేసులపై విచారణ జరిపి వారికి = ం. 4,140/- రూపాయలు జరిమానా విధించారు. రోడ్లపై మాట్లాడుతూ చెత్త వేసిన మురుగు ప్రవాహానికి అడ్డుపెట్టిన, రోడ్డుపైన పెంపుడు జంతువుల్ని ఉంచినా, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై మొబైల్ కోర్ట్ చర్యలు తీసుకుంటుందని అన్నారు. మరోసారి ఈ విధంగా నిబంధనలకు విరుద్ధంగా చేస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్1 అన్నపూర్ణ గారు డి. సోమరాజు, ఎస్ వి ఎస్ శ్రీధర్ శానిటరీ సూపర్వైజర్స్, శానిటరీ ఇన్స్పెక్టర్లు జి. రంగారావు, కె .కృష్ణ , శామ్యూల్, దుర్గా రావు, వి. శ్రీనివాస్ రావు, డి. రాజు పాల్గొన్నారు.

## "ధర్మరక్షణ కోసం ధర్మనిధి సమర్పిద్దాం"



**చెరుకుపల్లి మండలం ఫిబ్రవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సమరసత సేవా ఫౌండేషన్ చెరుకుపల్లి మండల విస్తృత సమావేశం గుళ్ళపల్లి కోదండ రామాలయం లో జరిగింది. ధర్మ నిధి కర పత్రాలు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుండి మార్చి 15వ తేదీ వరకు ధర్మనిధి సేకరణ జరుగుతుందని హిందూ బంధువులందరూ ధర్మనిధి సమర్పించి ధర్మరక్షణ కోసం పాటుపడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ చింతల మురలీకృష్ణ, ఉల్లంగుంట నాగమల్లేశ్వరరావు, ఓగిరాల వరప్రసాద్, వాకా ధర్మారావు, నాగేశ్వరరావు, బట్టు భారతి, అత్తులూరి రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుల పట్ల పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై మండిపడిన హైకోర్టు.

**కృష్ణాజిల్లా ఎస్పీ తో సహా పలు ఎస్పీలను వివరణ.**

**మచిలీపట్నం ఫిబ్రవరి 6 (వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణాజిల్లా పోలీసులపై హైకోర్టు అక్షింతలు వేసింది. ఇటీవల మచిలీపట్నం నగరం లో దాడికి పాల్పడిన నిందితులుగా ఆరోపించబడిన వ్యక్తులను రోడ్లపై తిప్పుతూ చట్ట పరిధి దాటి ప్రవర్తించిన కృష్ణాజిల్లా(మచిలీపట్నం నగర పోలీసులు సహా) పోలీసులపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బందరు లాగానే కృష్ణాజిల్లా లో ఉయ్యూరు, కంకిపాడు, పామర్రు ప్రాంతాలలో నిందితులుగా ఆరోపించబడిన వ్యక్తులను రోడ్ పై నడిపించిన కృష్ణాజిల్లా పోలీసులపై హైకోర్టు మండిపడింది. వార్తాపత్రికలలో ప్రచరించబడిన వార్తలకు స్పందించిన ప్రముఖ సామాజిక కార్యకర్త హైకోర్టును ఆశ్రయించి ప్రజా వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. దీనిపై హైకోర్టు పలు జిల్లాలా ఎస్పి ల తో సహా కృష్ణాజిల్లా ఎస్పీకు నోటీసులు ఇచ్చారు. సొసైటీ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ ప్రాపర్టీ అండ్ ఎన్విరాన్మెంట్ రైట్స్ కృష్ణా జిల్లా అధ్యక్షులు పరసా సురేష్ కుమార్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంను చీఫ్ జస్టిస్ ధర్మాసనం గత బుధవారం విచారణ జరిపింది. దీనిపై న్యాయమూర్తులు పోలీసులను ఉద్దేశించి చట్టం నిబంధనలకు లోబడి శాంతి భద్రతలను కాపాడాలనీ స్పష్టం చేశారు. నేరం నిరూపణ అయ్యేంతవరకు నిందితులు నిరపరాదులేనని చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ కేసులలో నిందితులను రోడ్లపై నడిపించిన పోలీసులకు డీజీపీతో సహా కృష్ణా, గుంటూరు, తూర్పుగోదావరి జిల్లాల ఎస్పీలను పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలంటూ ఆదేశాలు జారీ చేస్తూ కేసును నాలుగు వారాలకు వాయిదా వేసింది.

## పెయ్యేరు స్మశాన వాటిక ప్రహరీ గోడ పూర్తి

**ఎంపీపీ రామిశెట్టి కు కృతజ్ఞతలు తెలిపిన పెయ్యేరు వాసులు.**



**ముదినేపల్లి జనవరి 6 (వార్తా ప్రభ)**ముదినేపల్లి మండలం పెయ్యేరు గ్రామంలో ముస్లిం స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణం పూర్తికావడంతో మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు (ఎంపీపీ) రామిశెట్టి సత్యనారాయణను గ్రామ ముస్లిం పెద్దలు పూలమాలలతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల ముస్లిం పెద్దలు, గ్రామ నాయకులు కలిసి ఎంపీపీని కలిసి స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని వినతిపత్రం అందజేశారు. సమస్యను గమనించిన ఎంపీపీ వెంటనే స్పందించి మండల పరిషత్ నిధుల నుంచి నిధులు కేటాయించడంతో నిర్మాణ పనులు వేగంగా పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ, ముదినేపల్లి మండలంలో ప్రతి గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులు మండల పరిషత్ నిధులతో చేపడుతూ ప్రజలకు చేరువగా పనిచేస్తున్న నాయకత్వం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు విభాగ కార్యదర్శి జాస్తి బాబు రాజేంద్రప్రసాద్ (చంటి), నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ విభాగం అధ్యక్షుడు సాక్షి సాయిబాబు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు

## పైడి సుధాకర్ ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వైభవోత్సవం





**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ)**వేంకటేశ్వరస్వామి దివి నుండి భువికి దిగి వచ్చాడు. ఈ కమనీయ దృశ్యం చూసేందుకు ఈ ప్రాంత భక్తులు తరలి వచ్చారు .హనుమాన్ జంక్షన్ నూజివీడు రోడ్ లోని ఆర్యవైశ్య సంగం నాయకులు పైడి సుధాకర్ సుబ్బలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో సుధాకర్ క్రాకర్స్ దుకాణం లక్ష్మీ నారాయణ క్రాకర్స్ దగ్గర శుక్రవారం తెల్లవారుజాము నుండి రాత్రి 9 గంటల వరకు వైభవోపేతంగాశ్రీ వేంకటేశ్వరస్వామి వారి వైభవోత్సవం కన్నుల పండుగ గా జరిగింది. ఉదయం శుభ్రపాత సేవ కల్యాణోత్సవం రాత్రి ఏకాంత సేవ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించారు. హనుమాన్ జంక్షన్ చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమాన్ని పెద్ద తిరుపతి నుండి వచ్చిన వేద పండితులు తిరుపతి లో ఎలా జరుగుతుందో అదే విధంగా ఇక్కడ నిర్వహించారు. నాదస్వర విద్వాంసులను సైతం తిరుపతి నుండి వచ్చారు. వచ్చిన భక్తులందరిని ప్రేమతో ఆహ్వానించి విందు భోజనం ఏర్పాటు చేశారు.

## ముగిసిన శ్రీ సూర్య లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు

**ఆలయ చైర్మన్ గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు**



**విసన్నపేట ఫిబ్రవరి 6 (వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండలంలోని నరసాపురం గ్రామంలో కలియుగ వైకుంఠధామంగా అష్టలక్ష్ములు నవగ్రహాలు దశావతారాలు స్వాములు విరాజిల్లే శ్రీ సూర్య లక్ష్మీనారాయణ స్వామివారి ఆలయంలో స్వామి వారి కళ్యాణం ద్వితీయ బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో భాగంగా నైనానందకరంగా నిర్వహించినట్లు ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు మార్గదర్శి అవార్డు గ్రహీత గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలియజేశారు. అనంతరం కోలాటం నృత్యకారుల ఆటపాటలతో దేవదేవులను గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఆడపడుచులు గడపగడపకు జలం ఆరబోయు కార్యక్రమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

## సమయస్ఫూర్తి గొప్పది



పెంచుకోవాలి అనురక్తి
తెచ్చుకొమ్ము మంచి పేరు
నిలుపుకొమ్ము ఇంటి పేరు
ఈ సభ్య సమాజంలో
నిలిచిపొమ్ము హృదయంలో
ప్రాముఖ్యం ఆరోగ్యము
జీవితాన ఆనందము
అవి రెండూ కోల్పోతే
ఎంత ఉన్నా వ్యర్థము
సుగుణాలే భూషణము
లేక బ్రతుకు వికారము
పెంచుకుంటే మంచిది
దక్కుతుంది గౌరవము
ఉండాలి సమయస్ఫూర్తి
అదే తెచ్చిపెట్టు కీర్తి
మంచి మంచి అలవాట్లపై

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు, ఎమ్మిగనూరు ,సెల్:9966414580

# అప్రమత్తతతో ప్రమాదాల నివారణ





**విజయవాడ పశ్చిమ, ఫిబ్రవరి 06:(వార్తా ప్రభ ప్రతినిధి)**రహదారి నియమాలపై అవగాహన పెంచుకోవటంతో పాటు అప్రమత్తంగా ఉండటం వల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని మారుతి సుజికి డ్రైవింగ్ స్కూల్ మేనేజర్ అమర్ అన్నారు. కెబిఎన్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యాన శుక్రవారం కె.బి.ఎన్. జూనియర్ కాలేజీ విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న అమర్ మాట్లాడుతూ వాహనం నడిపే సమయంలో ఎట్టి పరిస్థితుల్లో సెల్ ఫోన్ మాట్లాడకూడదన్నారు. రహదారి ప్రమాదాల్లో ఎక్కువశాతం ఈ కారణంగానే జరుగుతున్నాయన్నారు. వరుణ్ మారుతి షోరూమ్ మేనేజర్ జె.అశోక్ కుమార్ మాట్లాడుతూ రహదారి భద్రతా నియమాలను, వాహనం నడిపే సమయంలో చేసే వివిధ పొరపాట్లు, వాటిని సరిచేసుకునే విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ టి. విజయ్ బాబు మాట్లాడుతూ అల్ట్రా మోడరన్ బైక్ లపై విన్యాసాలు చేయటం ఫ్యాషన్ గా మారిందని, స్టైల్ అనే మోహంలో విద్యార్థులు అనేక ప్రమాదాలు గురవుతున్నారని చెబుతూ వేగం కన్నా ప్రాణం మిన్న అంటూ విద్యార్థులకు అనేక సూచనలు చేసారు. డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, జూనియర్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్.రవీంద్రనాథ్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎన్.సాంబశివరావు, డి.పవన్ కుమార్, ఎం.శాంతి బాబు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు రహదారి భద్రతా నియమాలతో కూడిన బుక్ లెట్ లను పంపిణీ చేసారు.

# 29 హెల్త్ సెంటర్ల నిర్మాణానికి రూ.9.35 మంజూరు-ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

**వెంకటాపురంలో గ్రామీణ ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**





**కోడూరులో గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన**

**జి.కొండూరు:ఫిబ్రవరి 6 (వార్తా ప్రభ ప్రతినిధి)**29 హెల్త్ సెంటర్ల నిర్మాణానికి రూ. 9.35 కోట్లు మంజూరు చేసినట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో రూ.36 లక్షలతో నిర్మించనున్న గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైలవరం నియోజకవర్గంలో పేదలకు వివిధ సంక్షేమ పథకాల నిమిత్తం రూ.429.60 కోట్లు చెల్లించినట్లు వివరించారు. అభివృద్ధికి రూ.151.29 కోట్లు మంజూరు చేశామన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ లేదా ఎల్.ఓ.సీ ల రూపేణా 12.94 కోట్ల రూపాయలు అందించామన్నారు. జి.కొండూరు మండలంలోని కోదూరు గ్రామంలో 15 ఆర్థిక సంఘం నిధులు రూ.36 లక్షల అంచనా వ్యయంతో గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు శుక్రవారం శంకుస్థాపన చేశారు. అలాగే గ్రామంలో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్డును ప్రారంభించారు. గ్రామంలో పశువుల ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరగా దీనికి తగు కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల గాంధీ, టీడీపీ మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు,లంక నాగేశ్వరరావు, కుంటముక్కల ఎన్ ఎస్ పి మేజర్ ప్రెసిడెంట్ కేసరి వెంకటేశ్వర రెడ్డి, గుడిపూడి శివశంకర్, మన్నె కోటి బాబు, పచ్చిగోళ్ళ బాలకృష్ణ, గరిమెళ్ళ గోపాలరావు,కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# కైకలూరు సర్పంచ్ సస్పెన్షన్ ఎత్తివేత హైకోర్టు సంచలన తీర్పు

**న్యాయం గెలిచింది.సర్పంచ్ మేరీ నవరత్నకుమారి.**



**కైకలూరు ఫిబ్రవరి 6 (వార్తా ప్రభ)**కైకలూరు గ్రామపంచాయతీ సర్పంచ్ మేరీ నవరత్న కుమారి సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తక్షణమే ఆమెను సర్పంచ్ విధుల్లో కొనసాగించాల్సిందిగా పంచాయతీరాజ్ ఀ గ్రామీణాభివృద్ధి కమిషనర్‌తో పాటు జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. వైఎస్సార్సీపీ మద్దతుతో సర్పంచ్‌గా ఎన్నికైన మేరీ నవరత్న కుమారిని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రాజకీయ కారణాలతో విధుల నుంచి తొలగిస్తూ ఏలూరు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ మేరీ నవరత్న కుమారి హైకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ తరఫున న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ వాదనలు వినిపించారు. ఈ కేసును విచారించిన ధర్మాసనం, ఎటువంటి ప్రామాణిక విచారణ (ఎంక్వైరీ) చేపట్టకుండా, కేవలం రాజకీయ కారణాలతోనే సర్పంచ్‌ను పదవి నుంచి తొలగించారన్న పిటిషనర్ వాదనలతో ఏకీభవించింది. అందువల్ల సస్పెన్షన్ ఉత్తర్వులను రద్దు చేస్తూ, పిటిషనర్‌ను తక్షణమే సర్పంచ్‌గా కొనసాగించాలని ఏలూరు జిల్లా కలెక్టర్‌కు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఈ సందర్భంగా మేరీ నవరత్న కుమారి మాట్లాడుతూ, రాజకీయ ప్రయోజనాలతో వైఎస్సార్సీపీకి చెందిన సర్పంచులు, జడ్పిటిసీలను కూటమి ప్రభుత్వం వేధిస్తున్నదని ఆరోపించారు. హైకోర్టు తీర్పుతో న్యాయ వ్యవస్థపై తన నమ్మకం మరింత బలపడిందని ఆమె పేర్కొన్నారు.

# స.హ.చట్టంకు తూట్లు

**వ్యవసాయ శాఖ అధికారులతీరుపై మండిపడుతున్న అర్జీ దారులు**







**కాకినాడ, ఫిబ్రవరి 6 (వార్తా ప్రభ ప్రతినిధి)**కాకినాడ జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం దరఖాస్తుదారులకు సమాచారం ఇవ్వడానికి మాత్రం వెనుకంజ వేస్తూసెక్షన్ 8 (జె ) చూపిస్తూ సమాచారం ఇవ్వడానికి తిరస్కరిస్తున్నారు. ప్రభుత్వ శాఖల్లో పనిచేసే అధికారులు ఎంత పారదర్శకంగా పనిచేస్తున్నారనే విషయం తెలుసుకొనేందుకు సమాచార హక్కు చట్టం ఉపయోగపడుతుంది. కానీ పలు ప్రభుత్వ శాఖల్లో అధికారులు మాత్రం సమాచారం ఇచ్చేందుకు భయపడుతున్నారు. కొందరైతే ఏకంగా సమాచారం కోరిన వ్యక్తులకు తప్పుడు సమాచారం ఇవ్వడం, లేదా బేరలాడుతూ తన అవినీతిని మూట కట్టుకుంటున్నారు. ఇటీవల కాకినాడకు చెందిన బి.రమేష్ బాబు అనే వ్యక్తి వ్యవసాయ శాఖలో సమాచార హక్కు చట్టం ప్రకారం కింద సమాచారం కోసం దరఖాస్తు చేసారు. సదరు అధికారి వినియోగిస్తున్న వాహన లాగ్ బుక్ వివరాలు, అధికారి టూర్ డైరీ కోరడం, వ్యవసాయ శాఖ కు ప్రభుత్వం వారు కేటాయించిన వాహనం, నడిపే డ్రైవర్ వంటి వివరాలు కోరడం జరిగింది. అయితే దరఖాస్తుదారుడికి సెక్షన్ 8(జె) ప్రకారం సమాచారం ఇవ్వక్కరలేదు అంటూ జాయింట్ డైరెక్టర్ విజయకుమార్ కనుసన్నలలోనే సమాచారం ఇవ్వకుండా ఇవ్వకుండా చేతులు దులుపుకొంటున్నారు. అంతేకాకుండా సమాచార హక్కు చట్టం దరఖాస్తులకు దరఖాస్తుదారులు ఇచ్చిన చిరునామా ఉద్దేశ పూర్వకంగా మార్పు చేసి తప్పులు తడకగా రాసి పోస్టు చేసి వారికి అందకుండా చేయడంలో వ్యవసాయ శాఖ అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఇకనైనా సమాచారం హక్కు చట్టం అర్జీ దారులకు సమాచారం ఇచ్చి వారి పారదర్శకత నిరూపించుకోవాలని కోరుతున్నారు.

## నగర ప్రజలందరూ ప్రతి ఫ్రైడే ను డ్రై డే గా పాటించాలి





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దోమల వల్ల కలిగే వ్యాధుల నుండి నివారణ కొరకు నగర ప్రజలందరూ ప్రతి ఫ్రైడే ను డ్రై డే గా పాటించాలని విజయవాడ నగర పాలక సంస్థ బయాలజిస్ట్ వి కామేశ్వరరావు ప్రజలతో అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం కోనేరు వారి వీధి ప్రాంతం లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు దోమల బారిన పడకుండా ఉండేందుకు విఎంసి సిబ్బంది అవగాహన కల్పించారు. అందులో భాగంగా అక్కడ నివసిస్తున్న ప్రజల వారి ఇళ్లలో ఉన్న నీటి నిల్వలను శుభ్రం చేస్తూ ప్రతి ఫ్రైడే, డ్రై డే నిర్వహించాలని, వారికి అవగాహన కల్పిస్తూ దోమలు పెరగకుండా యాంటి లార్వా ఆపరేషన్లు నిర్వహించారు. మన ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. కూలర్లు, ఫ్లవర్ వాజులు, పూల కుండీల్లో నీటిని తరచూ మార్చాలన్నారు. తాగి వదిలేసిన కొబ్బరి బొండాలు ,పాత టైర్లు ఖాళీ డబ్బాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఇంటి కిటికీలు, తలుపులకు దోమతెరలు వాడడం ద్వారా దోమకాటు నుండి రక్షణ పొందవచ్చునని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, బయోలజీస్ట్ కామేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, మలేరియా ఇన్స్పెక్టర్లు, మలేరియా సిబ్బంది, ఏ ఎన్ యం లు, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులు రాబోయే పరీక్ష ల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొద్ది రోజులు ఏకాగ్రతతో పూర్తి సమయాన్ని పదవ తరగతి సిలబస్ పై కేటాయించి ఉత్తమ ఫలితాలు సాధించాలని తద్వారా పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి చంద్రకళ అన్నారు. శుక్రవారం సాయంత్రం రామరాజ్య నగర్ జిఎన్ఆర్ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన చంద్రకళ పదవ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించారు. విద్యార్థులతో ఉపాధ్యాయులతో విడివిడిగా సమావేశమై పదవ తరగతి పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం నిర్దేశించిన వందరోజుల ప్రణాళిక అమలు తీరును సమీక్షించారు. విద్యార్థుల స్థాయిని పరీక్షించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు నిబద్ధతతో అంకితభావంతో పనిచేసే విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దాలని నిర్దేశించారు. పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల నోట్ పుస్తకాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. విద్యార్థులకు సాయంత్రం అల్పాహారాన్ని అప్పటికప్పుడు తెప్పించి విద్యార్థులకు అందించారు. పాఠశాలలో నిర్వహిస్తున్నటువంటి విద్యాశక్తి, ఐఓటి ల్యాబ్, గ్రంథాలయం, పాఠశాల ఉద్యానవనం, కిచెన్ గార్డెన్, మరియు రోజ్ గార్డెన్ ను సందర్శించి పాఠశాల సిబ్బందిని, ప్రధానోపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న అన్ని కార్యక్రమాల పట్ల ఆనందాన్ని వ్యక్తపరిచారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గణేష్, ఉదయ్ కిరణ్, లక్ష్మీనారాయణ, లత మరియు విద్యాశాఖ అధికారి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ గారి చారిటబుల్ ట్రస్ట్ పర్యవేక్షణలో అన్నదాన కార్యక్రమం



**విజయవాడ సెంట్రల్, ఫిబ్రవరి 6 (వార్తా ప్రభ ప్రతినిధి)** 58వ డివిజన్, పైపుల్ రోడ్డు సెంటర్, ఆంజనేయ స్వామి టెంపుల్ దగ్గర డొక్కా సీతమ్మ గారి చారిటబుల్ ట్రస్ట్ అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా సెంట్రల్ ఎమ్మెల్యే తనయుడు బోండా సిద్ధార్థ హాజరయ్యారు. అన్నదాన కార్యక్రమం రెండు సంవత్సరాల నుంచి దిగ్విజయంగా పైపుల రోడ్డు సెంటర్లో 400 నుండి 500 మందికి స్వయంగా ట్రస్ట్ మెంబర్స్ వంటలు వండి వడ్డించడం జరుగుతుంది. ఆ మహనీయురాలు డొక్కా సీతమ్మ గారి పేరు పెట్టుకుని ఇంతమంది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం మాకు ఎంతో సంతోషంగా ఉందని మేము ఈ కార్యక్రమానికి పడ్డ కష్టం మొత్తం ఆకలితో ఉన్నవారు భోజనం చేస్తుంటే చాలా సంతోషంగా అనిపిస్తుంది అని డొక్కా సీతమ్మ గారి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకరాలు అవుటుపల్లి విజయ కుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షురాలు సంసాని విజయలక్ష్మి, ట్రస్టు ఉపాధ్యక్షులు గుబ్బల జ్యోతిశ్వరి, ట్రస్ట్ కోశాధికారి యర్రోజు అభిలాష్, దాసరి ప్రశాంతి, మల్లంపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్**



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ):**హాఫిజ్ పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్,యూత్ కాలనీల్లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ శుక్రవారం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు.కాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించిన ఆయన,ప్రతి దశను స్వయంగా పరిశీలిస్తూ అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులతో ముఖాముఖి మాట్లాడిన బాలింగ్ గౌతమ్ గౌడ్, రోడ్డు పనుల వల్ల కలిగే లాభాలు,ప్రస్తుతం ఎదురవుతున్న సమస్యలు, ప్రజలకు అవసరమైన అదనపు మౌలిక వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీటి నిల్వలు,రాకపోకల ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యమైన పనులు చేపట్టాలని సూచించారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.గతంలో కాలనీవాసులు ఎదుర్కొన్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువులో,నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా సహించబోమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,కాలనీ నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికలు.... హామీల అమలులో కాంగ్రెస్ సక్సెస్.

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,ఆర్ అండ్ బి చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి.**



**ఎల్బీనగర్/వార్త ప్రభ( ఫిబ్రవరి 4):** కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. కాంగ్రెస్ మున్సిపల్ ఎన్నికల కోఆర్డినేటర్, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి 9, 20, 21 వార్డులలో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థుల తరపున విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.
ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, మున్సిపాలిటీ అభివృద్ధికి అనుభవజ్ఞులైన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలనకు కొత్త దిశ ప్రారంభమైందని, కల్వకుర్తిని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ,కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు బాధిత కుటుంబాలకు అందజేసిన ఎమ్మెల్యే



**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 6( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు మండలంలోని, అనిగండ్లపాడు గ్రామంతో పాటు గుమ్మడిదుర్రు, శివాపురం గ్రామాలకు చెందిన 18 మంది ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందారు. వారి మెడికల్ బిల్లుల నిమిత్తం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయగా, అందులో 18 మందికి గాను రూ.9,52,304 (తొమ్మిది లక్షల యాభై రెండు వేల మూడు వందల నాలుగు రూపాయలు) విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరయ్యాయి.ఈ సందర్భంగా అనిగండ్లపాడు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) బాధిత కుటుంబాలకు స్వయంగా చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య,పోలం పల్లి మునేరు డ్యామ్ చైర్మన్ పొన్నం బాలాజీ, సీపీఐ నాయకులు పాటి బళ్ళ లక్ష్మి య్య, వివిధ హోదాలలో ఉన్న కూటమి నాయకులు ఆత్తులూరి అచ్యుత్ రావు, నెలూరి గోపాలరావు, రాజేష్, తోటేం పూడి మురళీ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## వాసిరెడ్డి బెనర్జికి సతీ వియోగం.



**పెనుగంచిప్రోలు ఫిబ్రవరి 6( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, తిరుపతమ్మ అమ్మ వారి ఆలయ మాజీ చైర్మన్, మండల అయ్యప్ప స్వామి సేవా సమితి అధ్యక్షులు వాసి రెడ్డి బెనర్జి కి సతీయోగం కలిగింది. గత కొంతకాలం వీరి భార్య అయిన వాసిరెడ్డి శంకర భవాని (69) అనారోగ్యం తో బాధపడుతూ విజయవాడ ప్రవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ, శుక్రవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు.,ఆసుపత్రి నుండి ఆమె మృత దేహాన్నీ పెనుగంచిప్రోలు లోని వారి గృహానికి తీసుకు వచ్చారు.. పలువురు ఆమెకు నివాళ్లులు అర్పించారు...

# ఓటుతో బుద్ధి చెప్పండి!!

● మాక్కాన్ అరాచకానికి ముగింపు పలకండి ● కాంగ్రెస్ అబద్ధాల హస్తం ● ఎమ్మెల్యే బెదిరింపులకు భయపడం ● నియంత పాలనకు కాలం చెల్లింది ● మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 6 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండంలో ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ సాగిస్తున్న అరాచక, నియంత పాలనకు ప్రజలు తమ ఓటుతో చరమగీతం పాడాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం 8వ కాలనీలోని పలు డివిజన్లలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు ఏళ్లు గడుస్తున్నా అభయహస్తం హామీలను అమలు చేయకుండా ప్రజలను వంచిస్తోందని మండిపడ్డారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలతో ప్రజలను నమ్మించిన రేవంత్ సర్కార్.. పెన్షన్లు, నిరుద్యోగ భృతి, తులం బంగారం వంటి ఏ ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చలేదని విమర్శించారు. రామగుండంలో అభివృద్ధి పేరిట విధ్వంసం జరుగుతోందని, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతూ, చిరు వ్యాపారుల పొట్టకొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ గెలువలేక బీఆర్ఎస్ అభ్యర్థులను పోలీసులతో బెదిరించి ఉపసంహరింపజేస్తున్నారని, ఇలాంటి రౌడీ పాలన పోవాలంటే బీఆర్ఎస్ తోనే సాధ్యమని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నాయకులు ఓట్ల కోసం వస్తే హామీల కార్డును చూపి నిలదీయాలని, కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు.

# మాట ఇస్తే వెనకడుగు లేదు!!

● నిజమైన అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ ● మేయర్ పీఠం హస్తగతం చేస్తాం ● ప్రజల ఆశీస్సులే మా బలం చేసిన అభివృద్ధిని చూసి ఓటేయండి ● ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 6 (వార్తాప్రభ ప్రతినిధి)**మాట ఇస్తే వెనకడుగు వేసే ప్రసక్తే లేదు అని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 25 నుండి 30 వరకు గల వివిధ డివిజన్లలో, ముఖ్యంగా లింగపూర్, విలేజ్ రామగుండం, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లలో ఆయన పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...... రామగుండం సమగ్ర అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, గతంలో తాము చేపట్టిన అభివృద్ధి పనులే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజల నుండి లభిస్తున్న అద్భుతమైన స్పందన చూస్తుంటే కాంగ్రెస్ విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి బాటలో రామగుండాన్ని ముందుకు నడిపించేందుకు ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకే ఓటు వేయాలని కోరుతూ, ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేశారు.

## ట్రాఫిక్ పోలీస్ సమన్వయంతో రోడ్డు అభివృద్ధి పనులకు జిహెచ్ఎంసి శ్రీకారం





**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ):**మియాపూర్ ఎక్స్‌రోడ్ జంక్షన్‌లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి మియాపూర్ ట్రాఫిక్ పోలీసుల సమన్వయంతో జంక్షన్ అభివృద్ధి పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు.ఈ పనులను జిహెచ్ఎంసీ డిప్యూటీ ఇంజినీర్ శ్రీదేవి,అసిస్టెంట్ ఇంజినీర్ ప్రశాంత్ పర్యవేక్షణలో చేపట్టారు.జంక్షన్ అభివృద్ధి పనుల్లో భాగంగా బాచుపల్లి రోడ్డుపై వెళ్లే వాహనదారుల కోసం ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయగా,దీని ద్వారా రద్దీ తగ్గి వాహనాల రాకపోకలు సులభతరం కానున్నాయి.అలాగే,మియాపూర్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ ప్రవాహం మరింత సజావుగా సాగేందుకు మెట్రో పిల్లర్ నెం.600 సమీపంలో విస్తరించిన యూ-టర్న్ సౌకర్యం కల్పించారు.ఈ చర్యల వల్ల వాహనాల రాకపోకలకు ఆటంకాలు తొలగి,సురక్షితమైన మరియు నిరంతర ట్రాఫిక్ ప్రవాహం సాధ్యమవుతుందని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.జంక్షన్ అభివృద్ధి పనుల సందర్భంగా వాహనదారులు ట్రాఫిక్ సిబ్బందితో సహకరించాలని మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# వరద ముంపు కాలనీలకు శాశ్వత పరిష్కారం.

**- కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి.**



**ఎల్బీనగర్ /వార్తా ప్రభ ( ఫిబ్రవరి 4):**బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలో వరద నీటి ముంపుకు శాశ్వత పరిష్కారం కోసం హరిహరపురం కాప్రాయి చెరువు నుంచి హయత్‌నగర్ కుమ్మరి కుంట చెరువు వరకు నిర్మించనున్న స్ట్రాం వాటర్ డ్రైన్ ప్రణాళికను జిహెచ్ఎంసి అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఐఎఎస్-ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఐఎఎస్ఇంజనీరింగ్ విభాగం సీఈ అశోక్ రెడ్డి తో కలిసి స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి చెరువును పరిశీలించారు.కాలనీలకు వరద నీటి ముప్పు లేకుండా చెరువు నుంచి నీరు సులువుగా వెళ్లేలా స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించాలని కార్పొరేటర్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కేరింతలతో హోరెత్తిన ఓజస్వి 2026!!

**సింగరేణి మెడికల్ కాలేజీలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు**

**వైద్య వృత్తి - సమాజ సేవే పరమావధి**

**సింగరేణి ప్రాంతానికి వన్నె తేవాలి-మనాలి ఠాకూర్**



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 6 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖనిలోని సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (సిమ్స్)లో నూతనంగా చేరిన వైద్య విద్యార్థుల కోసం నిర్వహించిన "ఫ్రెషర్స్ ఓజస్వి-2026" వేడుకలు అత్యంత కోలాహలంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి, ప్రముఖ సామాజిక సేవకురాలు మనాలి రాజ్ ఠాకూర్ హాజరై విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ......వైద్య వృత్తి అనేది కేవలం సంపాదన కోసమే కాకుండా, సమాజానికి సేవ చేసే ఒక గొప్ప అవకాశమని, రోగుల బాధను అర్థం చేసుకునే గుణం ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని సూచించారు. సిమ్స్ వంటి గొప్ప సంస్థలో చదువుకోవడం గర్వకారణమని, ఇక్కడి విద్యార్థులు భవిష్యత్తులో సింగరేణి ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి ఆదర్శంగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, గీతాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. ఈ వేడుకలో కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్, అధ్యాపకులు ఓబులేష్, రాజు, హిమబిందు, వైద్యులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా కళాశాల యాజమాన్యం మనాలి రాజ్ ఠాకూర్ ని శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

## స్వచ్ఛరథం ఆపరేటర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం.

**కైకలూరు ఫిబ్రవరి 6 (వార్తా ప్రభ)** కైకలూరు మండలం లో గ్రామీణ ప్రాంతాల్లో తడి,పొడి చెత్త సేకరణకు స్వచ్ఛరథం ఆపరేటర్ల ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కైకలూరు ఎండిఓ కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది. ఫిబ్రవరి నెల 14వ తారీకు నుంచి 21వ తారీకు వరకు ఎండిఓ కార్యాలయం నందు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలియజేశారు. నిబంధనల ప్రకారం తడి పొడి చెత్త సేకరణలో మూడు సంవత్సరాల అనుభవం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు కైకలూరు ఎండిఓ కార్యాలయంలో సంప్రదించవలసిందిగా కోరారు

## ఎన్‌జీవోస్ కాలనీలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం.



**ఎల్బీనగర్/వార్త ప్రభ ( ఫిబ్రవరి 4)::**బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్‌జీవోస్ కాలనీలో ది రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ, సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సత్కార కార్యక్రమానికి జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హాజరయ్యారు. భవనానికి నూతన రంగులు వేయించడంతో పాటు కాలనీలో నూతన రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినందుకు కృతజ్ఞతగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, డివిజన్ నాయకులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నాగోల్ డివిజన్‌లో రూ.78 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.



**ఎల్బీనగర్/వార్త ప్రభ ( ఫిబ్రవరి 4):**నాగోల్ డివిజన్ పరిధిలో రూ.78 లక్షల వ్యయంతో రాజ్యలక్ష్మి కాలనీలో సీసీ రోడ్డు, రాజీవ్ స్వగృహ అపార్ట్‌మెంట్ బి-బ్లాక్‌లో ఓపెన్ జిమ్ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా, స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని, డ్రైనేజీ పనులతో ముంపు సమస్యలకు పరిష్కారం లభించిందన్నారు. కార్యక్రమంలో నాయకులు, మహిళలు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అధిక ధరలకు మద్యం అమ్మే వారిపై కఠిన చర్యలు

**ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీ ధరకే మద్యాన్ని విక్రయించాలి..**





**కాకినాడ, ఫిబ్రవరి 6 (వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయించే మద్యం దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అన్నారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ మందిరంలో ఎక్సైజ్ శాఖ అధికారులు, మద్యం దుకాణదారులు, లైసెన్స్ హోల్డర్లతో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి బిందు మాధవ్ సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ జిల్లాలో కొంతమంది మద్యం దుకాణదారులు అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వచ్చిందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయించడం చట్ట విరుద్ధమని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రభుత్వ నిర్దేశించిన ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించాలన్నారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరకు మద్య విక్రయించే వ్యాపారులపై కఠిన చర్యలు చేపడతామని ఆయన హెచ్చరించారు. మద్యం విక్రయాల్లో దుకాణా దారులు కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో పారదర్శకంగా మద్యం విక్రయాలు జరిగేలా ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ అధికారులను ఆదేశించారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బిందు మాధవ్ మాట్లాడుతూ మద్యం విక్రయాల్లో ప్రభుత్వం మాత్రమే ధరను నిర్వహిస్తుందన్నారు. మద్యం దుకాణదారులు ప్రభుత్వాన్ని ఉద్దేశించిన ఎమ్మార్పీ ధరను తప్పకుండా పాటించాలని ఆయన తెలిపారు. ఎక్సైజ్ శాఖ అధికారులు ముమ్మర తనిఖీలు నిర్వహించి ఏపీ ప్రొహిబిషన్, ఎక్సైజ్ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ఎస్పీ తెలిపారు. సమావేశంలో ఏఎస్పీ మనీష్ పాటిల్ దేవరాజ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎం కృష్ణకుమారి, ఎస్బీ డీఎస్పీ సత్యనారాయణ, ఎక్సైజ్ అధికారులు, మద్యం దుకాణదారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన జపాన్ వాణిజ్య ప్రతినిధుల బృందం





**తిరుపతి,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** జపాన్‌లోని ఫుకోకా రాష్ట్రానికి చెందిన ఏడుగురు సభ్యుల విదేశీ వాణిజ్య ప్రతినిధి బృందం శుక్రవారం శ్రీసిటీని సందర్శించింది. అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలు, పారిశ్రామిక సహకారం బలోపేతం లక్ష్యంగా ఎఫ్ఎఫ్‌టిఏ కార్యదర్శి జనరల్ మసాహిరో నిషియోరి నేతృత్వంలో విచ్చేసిన బృందానికి శ్రీసిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) ఆర్.శివశంకర్ సాదర స్వాగతం పలికారు.ఫుకోకా రాష్ట్రంతో ఆర్థిక బంధాలను బలపరచడంలో ఈ పర్యటన అత్యంత కీలకమైనదంటూ శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా. రవీంద్ర సన్నారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీసిటీ ప్రస్థానాన్ని వివరిస్తూ 31 దేశాలకు చెందిన 240కు పైగా కంపెనీలు, వాటిలో 35కు పైగా జపాన్ సంస్థలతో శ్రీసిటీ గ్లోబల్ తయారీ కేంద్రంగా మారిందని తెలిపారు.శ్రీసిటీ అధునాతన మౌళిక సదుపాయాలు, విభిన్న రంగ పరిశ్రమలు, సుస్థిర అభివృద్ధి కార్యక్రమాలు, పెట్టుబడి అనుకూల వాతావరణం తదితర అంశాలపై శ్రీసిటీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (బిజినెస్ డెవలప్‌మెంట్) బొడ్గాన్ జార్జ్ ప్రతినిధులకు వివరించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానం, వాటి ప్రయోజనాలను హైలైట్ చేశారు. శ్రీసిటీ ప్రపంచ శ్రేణి మౌళిక వసతులను ప్రశంసించిన ఎఫ్ఎఫ్‌టిఏ కార్యదర్శి జనరల్ మసాహిరో నిషియోరి, ఇటీవల భారత్ లో పెట్టుబడుల అంశంపై జరిగిన సదస్సులో దేశంలో అత్యంత ఆశాజనక పెట్టుబడి గమ్యస్థానంగా శ్రీసిటీ గుర్తింపు పొందిందని తెలిపారు. ఇక్కడ వ్యాపార అవకాశాలను గుర్తించడం, భారతదేశంలో పెట్టుబడులు పెట్టాలని యోచిస్తున్న సంస్థలకు మద్దతు ఇవ్వడం తమ సందర్శన ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.పర్యటనలో భాగంగా శ్రీసిటీ అధికారులతో సమావేశమైన ప్రతినిధులు, పెట్టుబడి అవకాశాలు, మౌళిక వసతుల విస్తరణ, భాగస్వామ్యాలపై పరస్పర చర్చలు జరిపారు. అనంతరం శ్రీసిటీ పరిసరాలను ప్రత్యక్షంగా పరిశీలించడంతో పాటు ఇసుజు మోటార్స్ కంపెనీని సందర్శించి, సంస్థ సీనియర్ అధికారులతో సమావేశమై చర్చించారు. ఈ పర్యటన జపాన్ చిన్న, మధ్య తరహా సంస్థలకు శ్రీసిటీ వ్యూహాత్మక స్థానంగా భారత్--జపాన్ ఆర్థిక సహకారం మరింత బలోపేతం కావడానికి దోహదపడింది.

# డాక్టర్.బి.ఆర్ అంబేడ్కర్ గురుకులంలో సిసి రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన

● అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు





**జి.కొండూరు,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** మండలంలోని కుంటముక్కల గ్రామ శివారు డాక్టర్.బి.ఆర్ అంబేడ్కర్ గురుకులం(ఐఐటి-నీట్) అకాడమీలో అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణానికి మైలవరం నియోజక వర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు శుక్రవారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి నిధులు రూ. 40 లక్షల అంచనా వ్యయంతో ఈ అంతర్గత సిమెంటు రోడ్లు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ సిసి రోడ్లు క్యాంపస్ లోపల అంతర్గత కనెక్టివిటీ మరియు మౌలిక సదుపాయాలను బాగా మెరుగుపరు స్తుందని తద్వారా విద్యార్థులకు మెరుగైన, సురక్షిత మైన వాతావరణాన్ని నిర్ధారిస్తుందని వెల్లడించారు.హాస్టళ్లలో విద్యార్థుల విద్య, ఆరోగ్యంపై శ్రద్ధ వహించేలా చర్యలు తీసుకుంటు న్నామన్నారు. అలాగే ఇక్కడ వసతుల మెరుగుకై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. విద్యార్థులు ప్రశాంతమైన ఆహ్లాదకర వాతావరణంలో ఉంటూ చదువుపై దృష్టి నిలిపేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు.విద్యార్థులను తమ సొంత బిడ్డలు గా చూసుకోవాలని వారి అభ్యున్నతికి ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేయాల ని సూచించారు.విద్యార్థుల్లో పోటీతత్వం ఉండా లని అన్నారు.దీనివల్ల ఉత్తీర్ణత శాతం పెరుగు తుందన్నారు. విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్ అందిస్తామన్న నమ్మకం తల్లితండ్రు ల్లో కల్పించడమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నా మన్నారు.సంక్షేమ వసతి గృహాల్లోని పిల్లలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన భాద్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత మరియు ఆరోగ్య పరిరక్షణ, వసతి గృహాల పరిశుభ్రత మరియు నిర్వహ ణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.నీటికుంట పనులు పరిశీలించారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి అక్కల గాంధీ టీడీపీ మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు,లంక నాగేశ్వరరా వు, కుంటముక్కల పిఏసిఎస్ చైర్మన్ సుఖవాసి శ్రీహరి,లంక రామకృష్ణ వరప్రసాద్, గ్రామ సర్పంచ్ వంగూరి కుమారి, ఎంపీటీసీ సందిపాము జయలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ బ్యాల, పటాపంచల నరసింహారావు, కూటమి నేతలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి ఇష్టం లేక ఇంటిలోంచి వెళ్లిపోయిన మహిళ

- సకాలంలో స్పందించిన తిరువూరు పోలీసులు



**తిరువూరు,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** తిరువూరు మేదర్ బజారుకి చెందిన యువతి షేక్ బాజీకి తన తల్లిదండ్రులు ఇష్టం లేని వివాహం కుదిర్చారని భావించి, ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఇంటి నుండి వెళ్లిపోయినది. ఆ విషయమై ఆమె తల్లిదండ్రులు తిరువూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పిర్యాదు అందిన వెంటనే అప్రమత్తమైన ఎన్టీఆర్ జిల్లా పోలీస్ అధికారులు విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ శ్రీ వి. రాజశేఖర్ బాబు, ఐపీఎస్, ఆదేశాల మేరకు, శ్రీ బి. లక్ష్మీనారాయణ, ఐపీఎస్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, విజయవాడ రూరల్ సూచనలతో, శ్రీ వై. ప్రసాదరావు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, మైలవరం పర్యవే క్షణలో, తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. గిరిబాబు నేతృత్వంలో ఎస్ఐ శాతకర్ణి వారి సిబ్బంది అప్రమత్తమై రెండు టీమ్ లుగా ఏర్పడి పూర్తి స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తూ నిర్విరామంగా 20 గంట ల పాటు గాలింపు చర్యలు చేపట్టి యువతి షేక్ బాజీని హైదరాబాద్‌లో సురక్షితంగా గుర్తించి, అక్కడి నుండి తిరువూరు తీసుకువచ్చి ఆమె తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా తిరువూరు పోలీసులు మాట్లాడుతూ, కుటుంబ సమస్యల కారణంగా ఎవరికైనా ఇలాంటి పరిస్థితులు ఎదురైతే భయపడకుండా పోలీసులను సంప్రదించాలని, పోలీసులు ఎల్లప్పుడూ ప్రజల రక్షణకు కట్టుబడి ఉంటారని తెలిపారు.

# ముగిసిన ఉత్సవ కమిటీ సభ్యుల పదవీకాలం..

● అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన పాలక మండలి సభ్యులకు అభినందనలు తెలిపిన భక్తులు



**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** గత నెల జనవరిలో జరిగిన శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారు మరియు సహదేవతల రంగుల మహోత్సవం అలాగే పెద్ద తిరునాళ్ల మహోత్సవంలో నిర్వహిం చిన శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్స వాన్ని గతంలో ఎన్నడూ జరగని రీతిలో అంగరంగ వైభవంగా ఎటువ ంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా దిగ్విజయంగా నిర్వహించా రు. ఈ కమిటీ పదవి కాలం గురువారంతో పూర్తయింది. ఈ సందర్భ ంగా ఉత్సవ కమిటీ సభ్యులైనా చుంచు రమేష్ బాబు, పాకలపాటి అనసూయ, గుగులోతు రమేష్, పి జోష్నా ప్రియాంక, గజ్జి పెద్ద ఆంజ నేయులు, ఓర్సు సూరమ్మ,కర్నాటి కవిత, తన్నీరు గోపీనాథ్ కల్లూరి శ్రీవాణి, సర్పినేని అప్పారావు, కొల్లిపాక హైమావతి, కే విజయలక్ష్మి, శనగవరపు వెంకటేశ్వరరావు ( శాస్త్రి )కు గ్రామ ప్రజలు భక్తులు అభినందనలు తెలిపారు. మళ్ళీ ఇదే కమిటీ రెండు సంవత్సరాలు కొన సాగే విధంగా అధికారికంగా ప్రభుత్వం నుండి ఆదేశాలు రానున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు చుంచు రమేష్ బాబు తెలిపారు.

# బాల్య వివాహ రహిత భారతదేశాన్ని నిర్మిద్దాం

● బాల్య వివాహ విముక్తి రథాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** స్థానిక ముక్కపాటి కాలనీ నాగేంద్ర స్వామి పుట్ట వద్ద బాల్య వివాహాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్వహించిన బాల్య వివాహ విముక్తి ప్రచార రథాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు మరియు కూటమి నేతలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు పిల్లల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తాయని, ముఖ్యంగా బాలికల విద్య, ఆరోగ్యం, స్వావలంబనపై తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు వచ్చి "అందరం కలిసి బాల్య వివాహ రహిత భారతదేశాన్ని నిర్మిద్దాం" అనే సంకల్పంతో పనిచేయాల ని పిలుపునిచ్చారు. ప్రభుత్వం బాల్య వివాహాల నిర్మూలన కోసం అనేక చట్టాలు, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని, వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలని, బాల్య వివాహాలపై ఎక్కడైనా సమాచారం లభిస్తే వెంటనే అధికారులకు తెలియజేయాలని కోరారు.ఈ





కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి, సంబంధిత శాఖల అధికారులు, కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాల్య వివాహాల నివారణకు తమ మద్దతు ప్రకటించారు.

# విద్యార్థులు ఆత్మ స్థైర్యం కల్గి పరీక్షలకు సిద్ధపడాలి



**యలమంచిలి,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** యలమంచిలి మండలం ఇలపకుర్రు హైస్కూల్లో శుక్రవారం టెన్త్ క్లాస్ విద్యార్థుల కోసం విద్యా ర్థుల విజయానికి సోపానాలు పాంప్లెట్ ను ఉపాధ్యాయుడు కొల్లాబ త్తుల సూర్య కుమార్ రూపొందించి విద్యార్థులకు ఉచితంగా అందిం చారు. పాంప్లెట్ రూపకర్త సూర్య కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల పరీ క్షలకు సిద్ధపడుతున్న సమయంలో టీచర్లు తల్లిదండ్రుల ప్రోత్సాహం, విద్యార్థులు పాటించాల్సిన ఆహార నియమాలు, స్నేహితులతో మెలగాల్సిన తీరుని, ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు వంటి తదితర అంశాలతో పాంప్లెట్ ని రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ యం. ఉమ, ఉపాధ్యాయులు వై. నరశింహా రావు, ఉషారాణి, అనురాధ, స్వర్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# శిశు గృహను సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్



**కాకినాడ,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** స్థానిక శ్రీరామ్ నగర్ లోని శిశు గృహను శుక్రవారం కాకినాడ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మనీషా పటేల్, స్త్రీ శిశు సంక్షేమశాఖ జిల్లా అధికారి సి.హెచ్. లక్ష్మితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ మనీషా పటేల్ శిశు గృహలో ఉన్న పిల్లల ఆరోగ్య స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. వారిలో ఒకరు తాత్కాలిక సంరక్షణ, ఇద్దరు వదిలివేయబడిన పిల్లలు, మరొక ఇద్దరు తల్లి దండ్రులు పెంచుకోలేని పరిస్థితి లో ఉండి శిశు గృహకు అప్పగించిన పిల్లలు అని తెలిపారు. వారి ఆరోగ్య వివరాలను, దత్తత పక్రియ గురించి ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మి అసిస్టెంట్ కలెక్టర్ కు వివరించారు. చాలా పరిశుభ్రమైన వాతావరణంలో పిల్లలను చూసుకుంటున్నారని, ఇటువంటి పిల్లలకు సేవలు చేయడం చాలా అభినందనీయమని, ఈ సేవలను ఇలాగే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమములో నోడల్ అధికారి జెస్సి ఫ్లోరెన్స్, బాలల పరిరక్షణ విభాగ అధికారి వెంకట్రావు, శిశు గృహ సిబ్బంది. పాల్గొన్నారు. అనంతరం సఖి వన్ స్టాఫ్ సెంటర్ సందర్శించి సిబ్బంది వివరాలను, రికార్డులను తనిఖీ చేశారు.

# టైమ్స్ ఆఫ్ ఇండియా ఐకాన్ 2026 అవార్డ్ విన్నర్ డాక్టర్ బళ్లాను సన్మానించిన ఎమ్మెల్యే యార్లగడ్డ







**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** మారుమూల గ్రామీణ ప్రాంతాలకు సైతం వైద్యం అందుబాటులోకి వచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ విప్,గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అన్నారు. శేరినరసన్నపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ బళ్ళా నాగార్జున టైమ్స్ ఆఫ్ ఇండియా ఐకాన్స్ హెల్త్ కేర్ అవార్డ్ 2026 ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం రాత్రి ఎస్ఎన్ పాలెం గ్రామంలో సర్పంచ్ అడపా అంజిబాబు ఆధ్వర్యంలో డాక్టర్ నాగార్జున బళ్ళా కు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతానికి చెందిన నాగార్జున టైమ్స్ ఆఫ్ ఇండియా ఐకాన్స్ హెల్త్ కేర్ అవార్డ్ అందుకోవటం అభినందించదగ్గ విషయమన్నారు. విన్నర్ నాగార్జునను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు,రైస్ మిల్లర్స్ అసోషియేషన్ ప్రెసిడెంట్ వై ఎస్ ఎస్ కుమార్,పొట్లూరి ప్రసాద్, బళ్ళా వీర వెంకట్రావ్, పొట్లూరి రాము, అడపా యుగందరారావు,అడపా దేవుల బాబు,దుట్టా శివన్నారాయణ, దుట్టా రాంబాబు, చిన్నాల చిన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కొండలమ్మ సన్నిధిలో దుకాణ సముదాయాల నిర్మాణం...



**గుడ్లవల్లేరు,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** మండలంలోని వేమవరంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థాన ప్రాంగణంలో 14 షాపుల నిర్మాణమునకు దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు ఆధ్వర్యంలో శుక్రవారం భూమిపూజ చేపట్టారు. దాతల ఆర్ధికసాయంతో ఈ 14షాపులకు నిర్మాణ శంకుస్థాపనకు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయుకులు చేకూరు జగన్‌మోహన్‌రావు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ముఖ్య అర్చక స్వామి రుద్రపాక శివ సంతోష్ శర్మ ఆలయ సిబ్బంది అందరూ సమిష్టిగా కషి చేసి పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే మోహన్, ధర్మకర్తలు తూము రాజలక్ష్మి, ముంగం ఆంజనేయులు, కళ్ళేపల్లి సుగుణశేఖర్, కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తదితర భక్తులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ భవనాలకు కొత్త సొగసులు



**విస్సన్నపేట,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా పరిధిలో కలెక్టర్ ఆదేశాలతో రెవిన్యూ భవనాలు ఆర్ అండ్ బి శాఖ ప్రత్యక్ష పర్యవేక్షణలో పాత భవనాలు రీ మోడల్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా విస్సన్నపేట రెవెన్యూ కార్యాలయశీ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా పై అంతస్తు డిస్మెండిల్ చేసి నూతన భవనం నిర్మించేందుకు అంతనాలు వేస్తున్నట్లు ఆర్ అండ్ బి ఏ ఈ గాయత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి పాల్గొన్నారు. సుమారు 20 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని వారు తెలియజేశారు.

# అర్ధరాత్రి వేళ ప్రాణాలు కాపాడిన కృష్ణాజిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గూడవల్లి కృష్ణార్జున్ రావు.



**పెడన,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో దుగ్గిరాల బాల రావమ్మ తల్లి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా తిరుగు ప్రయాణంలో అర్ధరాత్రి 1.గంటలకు సమయంలో రోడ్డు పై రక్తపుమడుగులో ఒక కుర్రవాడు ఆ సంఘటన చూసి చెల్లించి పోయిన కృష్ణాజిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పెడనకు చెందిన గూడవల్లి కృష్ణార్జునురావు స్పందించారు. యాక్సిడెంట్ జరిగి ఉంటుందని తెలుసుకుని మానవతా దృక్పధం తో కృష్ణార్జున రావు హుటాహుటిన రక్తపు మడుగులో ఉన్న కుర్రాడిని చూసి 108 కి ఫోన్ చేసారు. యాక్సిడెంట్ అయిన కుర్రాడి వెంట వెళ్లి హాస్పటల్లో జాయిన్ చేసి అతని వివరాలు తెలుసుకోగా తుక్కులూరు గ్రామానికి చెందిన యువకునిగా గుర్తించారు. మానవతా దృక్పథంతో సహాయం చేసి హాస్పటల్ కి వెళ్లి జాయిన్ చేసి తిరిగి స్వగ్రామం పెడనకు చేరుకున్న గూడవల్లి ని బీసీ నాయకులు పామర్తి వెంకటేశ్వరరావు వేముల ప్రసాద్ మట్టా వెంకటేశ్వరావు పలువురు అభినందించారు.

# శ్రీకృష్ణదేవరాయ ఉత్సవాలు విజయవంతం చేయండి

నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు



**ఘంటసాల/అవనిగడ్డ,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ) :** ఈ నెల 10, 11 తేదీల్లో శ్రీకాకుళం గ్రామంలో జరిగే శ్రీకృష్ణదేవరాయ ఉత్సవాలను విజయవంతం చేయాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి పెనుమూడి సాయిబాబు అధికారులకు సూచించారు. శుక్రవారం శ్రీకాకుళేశ్వర స్వామివారి దేవాలయ ప్రాంగణంలో శ్రీ కృష్ణదేవరాయ ఉత్సవాలకు సంబంధించి ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కృష్ణదేవరాయలు ఆముక్త మాల్యద కావ్యాన్ని శ్రీకాకుళేశ్వర స్వామివారి ఆలయ ప్రాంగణంలోనే రచించారని తెలిపారు. అంతటి ఘనకీర్తి కలిగిన శ్రీకృష్ణ దేవరాయల మహోత్సవాలు వైభవోపేతంగా జరిగేలా ఆయా శాఖల అధికారులు బాధ్యతతో పని చేసి మహోత్సవాలు విజయవంతమయ్యేలా కృషి చేయాలని తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ మహోత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.విజయప్రసాద్, డిప్యూటీ ఎంపిడివో వెంకటేశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), పంచాయతీరాజ్, రెవెన్యూ, పోలీసు, డ్వాక్రా, అంగన్వాడీ, ఆలయ ఉద్యోగులు , తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# సుజాతనగర్ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తా

**20వ డివిజన్ అభ్యర్థిగా మూడ్ గణేష్ గెలిపించండి**

**కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 6 (వార్తా ప్రభ ప్రతినిధి)**సుజాతనగర్, సుజాతనగర్ ప్రాంత అభివృద్ధి కోసం, పేద ప్రజల సమస్యలను పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్టు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. శుక్రవారం సుజాతనగర్ మండలంలోని 20వ డివిజన్ లోని కోమటిపల్లి చింతల తండా, మర్రి తండా నిమ్మలగూడెం తదితర గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన జరిగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐ పార్టీ అభ్యర్థిగా 20 వ డివిజన్ నుండి మూడ్ గణేష్ పోటీ చేస్తున్నారని ఆయన కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సుజాతనగర్ ఏడు గ్రామపంచాయతీలను కార్పొరేషన్ చేయడం వలన ఈ ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, మెప్మా పథకం ద్వారా పేద ప్రజలకు ఉపాధి వస్తుందని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని కోట్ల రూపాయలతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నమని, సిపిఐ అభ్యర్థులు గెలవడం వలన మన గ్రామాలను అన్ని విధాలు అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన కూనంనేనికి పూలజల్లులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో 20 వార్డు అభ్యర్థి మూడ్ గణేష్, సిపిఐ మండల నాయకులు భూక్య శీను, బాలు, లక్ష్మీనారాయణ, రవి, రాజేష్, జబ్బార్, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అమనగల్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ డాక్యుమెంటరీ విడుదల...

**రూ.100 కోట్ల అభివృద్ధి ప్రణాళికలు వెల్లడి.**

**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.**



**ఎల్బీనగర్/వార్త ప్రభ( ఫిబ్రవరి 4):**అమనగల్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధిపై కాంగ్రెస్ పార్టీ డాక్యుమెంటరీని విడుదల చేసింది. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు సమీకరించి రూ.100 కోట్లతో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపట్టినట్లు డాక్యుమెంటరీలో వెల్లడించారు. విశాలమైన బీటీ రోడ్లు, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా విద్యా--ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి 15 వార్డు సభ్యులను గెలిపించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు.

## యువత స్వయం ఉపాధితో రాణించాలి: కె.యం. ప్రతాప్

**భాగ్యలక్ష్మి కాలనీలో 'శ్రీ శివ సాయి ఎంటర్ప్రైజెస్' ప్రారంభం**

**ప్రొప్రైటర్ అవధూత గౌరవను అభినందించిన కాంగ్రెస్ నేత**

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 6, (వార్తాప్రభ) :** యువత కేవలం ప్రభుత్వ ఉద్యోగాల కోసమే వేచి ఉండకుండా, స్వయం ఉపాధి రంగాల్లో రాణించి ఆర్థికంగా స్థిరపడాలని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ పిలుపునిచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని సుచిత్ర రోడ్డు, భాగ్యలక్ష్మి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శివ సాయి ఎంటర్ప్రైజెస్" (ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్ షాప్)ను ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపును ప్రారంభించిన అనంతరం ప్రతాప్ మాట్లాడుతూ.. స్వశక్తితో వ్యాపార రంగంలోకి అడుగుపెట్టిన ప్రొప్రైటర్ అవధూత గౌరవను ప్రత్యేకంగా అభినందించారు. వ్యాపార సంస్థ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అవధూత గోపాల్, ఎరువ శంకరయ్య, పెద్ది మల్లేశం, మన్నె సత్తయ్య, ఈసీఐఎల్ నరసింహ, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, బాసు పల్లి బాలకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# 21వ డివిజన్ అభివృద్ధికి "సింహం" గర్జన!!

● విశ్వాసమే పెట్టుబడిగా... సేవయే లక్ష్యంగా ● మౌలిక సదుపాయాల కల్పనే మా ప్రాధాన్యత మీ నమ్మకం - నా బాధ్యత ● ఆడెపు లావణ్య రాజేశం





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 6 (వార్తాప్రభ ప్రతినిధి)**రానున్న రామగుండం మున్సిపల్ ఎన్నికల్లో 21వ డివిజన్ సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా సింహం గుర్తుపై పోటీ చేస్తున్న అభ్యర్థిని ఆడెపు లావణ్య రాజేశం ప్రజల మద్దతు కోరుతూ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. తన ప్రజల సంక్షేమమే పరమావధిగా, డివిజన్ పురోగతి కోసం అహర్నిశలు పాటుపడతానని ఆమె ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. రాజకీయాల్లో మాటల కంటే చేతలే ముఖ్యం అని నమ్మే లావణ్య, తనపై నమ్మకంతో ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నారు. ఎన్నికల సమయంలో వచ్చే మోసగాళ్లను, వారు ఇచ్చే మోసపూరిత హామీలను నమ్మి మోసపోవద్దని, కేవలం నిబద్ధత గల నాయకత్వాన్ని ఎన్నుకోవాలని ఆమె ప్రజలను చైతన్యపరుస్తున్నారు. అభివృద్ధి పథంలో డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేస్తానని ఆమె హామీ ఇస్తున్నారు. సింహం గుర్తుకు ఓటు వేసి లావణ్య రాజేశంని గెలిపించడం ద్వారానే డివిజన్ సుభిక్షంగా మారుతుందని స్థానిక ప్రజలు భావిస్తున్నారు. నిజాయితీ, సేవా దృక్పథం కలిగిన నాయకత్వంతోనే మార్పు సాధ్యమని, అందుకే ప్రతి ఒక్కరూ ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఆమె ప్రచారంలో పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో ఆడెపు గెలుపు డివిజన్ భవిష్యత్తుకు శుభసూచకమని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# రామగుండంలో కమలం జోరు!!

● దేశాభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ మోదీ పాలన ● మాటల ప్రభుత్వాలకు కాలం చెల్లింది ● 56వ డివిజన్‌లో బీజేపీ గెలుపు ఖాయం ● రౌడీయిజం వద్దు - అభివృద్ధి ముద్దు ● అబద్ధాల కాంగ్రెస్.. అవినీతి బీఆర్ఎస్ గారడీ మాటలు నమ్మకండి ● కందుల సంధ్యారాణి





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 6 (వార్తాప్రభ ప్రతినిధి)**మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండం నియోజకవర్గ బీజేపీ ఇన్‌ఛార్జ్ కందుల సంధ్యారాణి కార్యకర్తలతో కలిసి ఉధృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం 56వ డివిజన్ పరిధిలో బీజేపీ అభ్యర్థి బొడ్డుపల్లి శ్రావణి రంజిత్ కుమార్ భారీ ప్రచార ర్యాలీలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.....దేశాభివృద్ధే లక్ష్యంగా సాగుతున్న ప్రధాని మోదీ పాలనలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతోందని, రాబోయే ఎన్నికల్లో దేశవ్యాప్తంగా కమలం వికసించడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కేవలం మాటలతో ప్రజలను మోసం చేస్తున్నాయని, వారి మాయమాటలు నమ్మి ఓటర్లు మరోసారి మోసపోవద్దని ఆమె హితవు పలికారు. రాజకీయాల్లో రౌడీయిజం, గూండాయిజానికి తావులేదని, అలాంటి సంస్కృతిని ప్రోత్సహించే అభ్యర్థులను ప్రజలు ఐక్యంగా తరిమికొట్టాలని ఆమె పిలుపునిచ్చారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్ అభివృద్ధి చెందాలంటే బీజేపీ అభ్యర్థి బొడ్డుపల్లి శ్రావణి రంజిత్ కుమార్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## కార్మిక చట్టాలను నీరు గార్చే కేంద్ర ప్రభుత్వానికి

# వ్యతిరేకంగా పోరాడుదాం రండి

***ఫిబ్రవరి 12నా లేబర్ కోడ్స్ రద్దుకై దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని విజవంతం చేయాలని***

***ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులువై మల్లేష్ పిలుపు.***



**జవహర్ నగర్, ఫిబ్రవరి 06:(వార్తా ప్రభ)**గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనిజవహర్ నగర్ లో 06/02/26 న భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏ ఐ ఎఫ్ టి యు)ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అధితి గా ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు వై మల్లేష్ హాజరై మాట్లాడుతూ...ఫిబ్రవరి 12నాడు జరుగు దేశవ్యాప్త సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు భాగస్వాములు కావాలని,సమ్మెను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు.కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను ఏఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర కమిటి తీవ్రంగా ఖండిస్తుందన్నారు.29కార్మిక చట్టాలను మార్చి 4కోడ్ లుగా,మూడు రైతు వ్యతిరేక చట్టాలను అమలు చేయడం వల్ల ఎంతో పోరాట పటిమ,త్యాగాలతో,బలిదానాలతో సాధించుకున్న హక్కులు కనుమరుగు కా నున్నాయని,కార్మికుల సంక్షేమం చూసుకునే విదంగా యజమానుల మానసిక పరివర్తన కోసం కృషి చేయాలని గొల్వాల్కర్ చెప్పాడు.దేశ సంపదను బలవంతంగా పంచడం లేదా ప్రజల మనసులు మార్చడం.పెట్టుబడి దారుల సంపద పొగుచేసుకుంటారే తప్ప కార్మికుల కోసం ఖర్చు చేయరని అన్నారు.కార్మికవర్గం కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవలసిందేనని గుర్తు చేశారు. పెట్టుబడిదారుల మనసు మార్చడం ద్వారా వారి సంపదలో కొంత భాగం పేదలకు పంచుతారట! దీనికోసం కార్మిక చట్టాలు కానీ,వాటిని అమలు చేసే యంత్రాంగం గాని,ఇక అవసరం లేదు ఇప్పుడు మోడీ ప్రభుత్వం కూడా ఇదే చేస్తుందని అన్నారు. ప్రజల నుండి పన్నుల రూపంలో వసూలు చేసిన సొమ్మును మోడీ ప్రభుత్వం గుప్పెట్లో పెట్టుకొని బడా బాబుల ప్రయోజనాలకు అనుకూలంగా ఖర్చు పెడుతుందన్నారు. ప్రభుత్వాలు నేడు సామ్రాజ్యవాద కార్పొరేట్ దళారులకు దాసోహం చెందారన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రపంచీకరణ దశకు చేరిందని గుర్తు చేశారు. కుల మతాలతో సంబంధంలేని ఉత్పత్తి విధానం రంగంలోకి వచ్చిందని తొలి పరిశ్రమ యొక్క విప్లవ కాలంలో ముందుకొచ్చిన నినాదం ఎనిమిది గంటల పని దినం అన్నారు.నేడున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఫలితంగా ఉత్పత్తి లాభాలు అనేక రేట్లు పెరిగాయని,సహజంగానే నైతిక బాధ్యత కుల వృత్తి స్థానంలో కార్మికుల హక్కులు ముందుకొచ్చాయి.కులం,మతం ప్రాంతంలో గాని ఆడ,మగ తేడాతో సంబంధం లేదని,అందరూ ఆధునిక యంత్రాల మీద పనిచేస్తున్నారని తెలిపారు. పరిశ్రమలను ,వ్యవసాయ రంగాలనుధ్వంసం చేస్తు స్వదేశీముసుగులోవిదేశీ శక్తులకు పాదాసేవ చేస్తుంది కేంద్రంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం అన్నారు.కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా అడవులను,సహజ సంపదలను అప్పగించడం కోసమే ఆపరేషన్ కగార్ పేర నేటికీ నరమేధం కొనసాగుతుందన్నారు.రాజ్యాంగంలోని హక్కులు హరించడమే కాక రాజ్యాంగాన్ని మార్చాలని మను ధర్మాన్ని కొనసాగించాలని బీజేపీ చేసే కుట్రలను దేశావ్యాప్త సమ్మెతో ఎదుర్కొందామన్నారు.ముఖ్యంగా అసంగటిత కార్మికులతో పాటు గ్రామీణ పెదలు జీవనోపాధి కోల్పోయే ప్రమాదాన్ని ,కార్మిక రైతు హక్కుల కోసం ఫిబ్రవరి 12నాడు దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో భవననిర్మాణ కార్మిక సంఘం (ఏ ఐ ఎఫ్ టి యు)అధ్యక్షులు చెన్నపురం యాదయ్య,గౌరవ అధ్యక్షులు కోయడ వెంకటేష్,ఉపాధ్యక్షులు మారటి బాబు కోశాధికారి చెన్నారెడ్డి,ప్రధానకార్యదర్శి బూడిద వెంకటేష్ లతో పాటు నాయకులు శివనాయక్,రవి,నర్సింహా,శ్రీను,టీ.రమేష్, ఎన్ యాదగిరి భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టించే నన్నే గెలిపించండి!!

**అభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడతా**

**నమ్మకంతో సింహం గుర్తుకు ఓటు వేయండి**

**59వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి బాలసాని తిరుపతి గౌడ్**





పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 6 (వార్తాప్రభ ప్రతినిధి) కష్టించే నన్నే గెలిపించండి అంటూ తన అనుచరులతో కలిసి ప్రచారం చేస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు రామగుండం నగరపాలక సంస్థ 59వ డివిజన్ ఇండిపెండెంట్ (సింహం గుర్తు) కార్పొరేటర్ అభ్యర్థి బాలసాని తిరుపతి గౌడ్. ఈ మేరకు శుక్రవారము అశోక్ నగర్ లో భారీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి తిరుపతి గౌడ్ ఓటర్లకు పలు వాగ్దానాలు, హామీలు చేశారు. అభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడతా అని తెలిపారు. ప్రతి ఒక్కరి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కరించేంతవరకు విశ్రమించను అని ప్రమాణం చేశారు. నమ్మకంతో సింహం గుర్తుకు ఓటు వేయండి అని చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు. అబద్ధపు హామీలు, మోసపూరిత వాగ్దానాలు చేసే వారికి తగిన గుణపాఠం చెప్పండి అని కోరారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లింగం పుష్పావతి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 6 (వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, సిపిఎం పార్టీ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ 22 వా వార్డ్ అభ్యర్థి లింగం పుష్పావతి ప్రచారంలో దూసుకుపోతుంది కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలపై శుక్రవారం ఆమె మండల నాయకులతో కలిసి ఇంటింట ఓటర్లను కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇల్లులు తిరుగుతూ ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఓటర్ల నిర్దేశించి ఆమె మాట్లాడారు. వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరగాలన్న అది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకుంటామన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ వల్ల ఒరిగిందేమీ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు చింతలపూడి రాజశేఖర్ లింగం పిచ్చి రెడ్డి మడిపల్లి శ్రీనివాసరావు షేక్ అబిద్ ప్రజలు పాల్గొన్నారు

## ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**కాంగ్రెస్ నేత పల్లపు సురేందర్**



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 6 (వార్తాప్రభ):**ప్రజల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని నల్లగండ్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లపు సురేందర్ అన్నారు. కేశవ్‌నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పల్లపు సురేందర్ మాట్లాడుతూ,ప్రతి కాలనీలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన బాధ్యతగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని స్పష్టం చేశారు.రహదారులు,డ్రైనేజీ,తాగునీటి సరఫరా,వీధి దీపాలు వంటి ప్రాథమిక సౌకర్యాలను మెరుగుపరచేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని,వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం ప్రయత్నిస్తామని ఆయన పేర్కొన్నారు.కేశవ్‌నగర్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని,ప్రజల సంక్షేమమే పార్టీ లక్ష్యమని పల్లపు సురేందర్ భరోసా ఇచ్చారు.అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ ఉండదని,ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పని చేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను పల్లపు సురేందర్ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగగా,ప్రజల నుంచి సానుకూల స్పందన లభించింది.

## జగద్గిరిగుట్ట ఫోక్సో కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష

**న్యాయస్థానం కీలక తీర్పు 11,000 జరిమానా**

**కేసును చాకచక్యంగా ఛేదించిన జగద్గిరిగుట్ట పోలీసులు**



**కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట ఫిబ్రవరి 6, (వార్తాప్రభ) :**మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడికి కూకట్‌పల్లిలోని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టు ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెల్లడించింది. వివరాల్లోకి వెళితే జగద్గిరిగుట్ట శ్రీనివాస్ నగర్‌కు చెందిన నాగు విక్రమ్ అలియాస్ విక్కీ (24) అనే వ్యక్తిపై 2019లో ఫోక్సో చట్టం మరియు ఐపిసి సెక్షన్ల కింద కేసు (జతీ.అశీ:174/2019) నమోదైంది. నిందితుడు మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించి, వేధించాడన్న అభియోగంపై అప్పటి పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే శుక్రవారం జరిగిన తుది విచారణలో, ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు జడ్జి ఎం. వెంకటేశ్వరరావు అన్ని ఆధారాలను పరిశీలించి తీర్పును వెలువరించారు. నిందితుడు విక్రమ్‌కు ఐదేళ్ల జైలు శిక్షతో పాటు ?11,000 జరిమానా విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ తరపున ఇన్-చార్జ్ స్పెషల్ పీపీ సంతోష్ కుమారి బలమైన వాదనలు వినిపించి నిందితుడికి శిక్ష పడేలా చేశారు. జగద్గిరిగుట్ట ఇన్‌స్పెక్టర్ బి. వెంకటేశం, ఐ.ఓ అక్రం బాబాలిలి, ఎస్.ఐ. అప్పారావు, కోర్టు లైజన్ ఆఫీసర్ సి.కె. రెడ్డి మరియు సిబ్బంది సమష్టిగా కృషి చేసి ఈ కేసులో బాధితురాలికి న్యాయం చేకూర్చారు.